ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 270 ఆదివారం, ఆగష్టు 10, 2025 , పేజీలు - 12 వెల : 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

### ఇండియా ఎవరి ముందూ తలవంచదు'

## కేంద్రమంత్రి సంచలన వ్యాఖ్యలు



**న్యూ ఢిల్లీ :** సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం టారిఫ్స్ ట్రంప్ విధించగా, ఎవరి దగ్గర దిగుమతి చేసుకోవాలో అమెరికా నిర్దేశించలేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియా ఎవరి ముందు తలవంచదని తేల్చిచెప్పింది. ట్రంప్?కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం పంపింది!ఈ మేరకు ఇటీవల జరిగిన బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్, ఇండియా ఎవరి ముందు తలవంచదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్య సమూహాలతో భారత్ భవిష్యత్తు సంబంధాలు చాలా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని తెలిపారు. ఏటా ఆరున్నర శాతం వృద్ధి చెందుతుందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది భారత్ ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగు దేశాల %జుఖీూ% (యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో జరిగిన చర్చలను గుర్తుచేసుకుంటూ, భారత్?ది నాలుగు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదేనని తెలిపారు.భారత్‌లో యువ శక్తి ఉందని అన్నారు దేశాలు భారత్?లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని కేంద్రమంత్రి వెల్లడించారు. దీని ద్వారా 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి ఒప్పందం అమలులోకి రానుందని ప్రకటించారు. అక్కడ నుంచి నాలుగు దేశాల మధ్య వాణిజ్యం మరింత సులువుగా మారుతుందని తెలిపారు.దేశాల టారిఫ్స్, సాంక్షన్స్ కారణంగా వాణిజ్యంలో డీ గ్లోబలైజేషన్ అవుతోందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇండియా ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. భారత్ ఎవరి మందు తలవొంచదని స్పష్టం చేశారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వ లు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయని తెలిపారు. సవాళ్ల సమ యాల్లో భారత్ ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ఉన్నత నాయకుడి నేతృత్వంలోని దేశం నేడు బలంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

## ఆడబిడ్డల అభివృద్ధే

### మా లక్ష్యం పవన్ భావోద్వేగం



**అమరావతి, ఆగస్టు9 :** రాఖీ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య ఉన్న అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని వ్యాఖ్యానించారు. రాఖీ అంటే కేవలం ఓ దారం కాదని... అది మన అనుబంధాలకు ఓ భావోద్వేగాల సంకేతమని అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్(శనివారం) ఓ ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం మహిళలకు మేలు చేయడానికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఈ క్రమంలోనే దీపం-2, తల్లికి వందనం పథకాలను విజయవంతంగా ఆచరణలోకి తెచ్చిందని గుర్తుచేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని స్వాతంత్ర్య దినోత్సవం నుంచి అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు పవన్ కల్యాణ్.గిరిజన ప్రాంతాల్లో డోలీలు లేకుండా ప్రయాణించేలా రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అడవి తల్లి బాట పేరుతో రహదారులు వేసే పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రజా జీవితంలో తాను వేసే అడుగుల్లో- ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. వారి అభివృద్ధి కోసం తన ఆలోచనలు ఎప్పుడూ ఉంటాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు రేవంత్ సర్కార్ సుముఖత.



**హైదరాబాద్:**తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృం దం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు లపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగా వాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు.ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అంది స్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతిని ధులు వివరించారు. రాష్ట్రం లోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయా లు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు లకు అనువైన వనరులుగా మారను న్నా యని నిపుణులు భావిస్తున్నారు. పెరు గుతున్న విద్యుత్ అవసరాలను తీర్చ డంలో థర్మల్, ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలం గాణకు, ఇంధన పెట్టుబ డులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రభుత్వం అన్ని మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఇంజినీరింగ్‌కు తగ్గని ఆదరణ

**హైదరాబాద్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా, లేఆఫ్‌ల భయం, ట్రంప్ టెంపరితనం తదితర అనేక భయాందోళనలు పట్టిపీడిస్తున్నా విద్యా ర్థులు వీటిని లెక్కచేయడం లేదు. తమ దారి బీటెక్ దారే అంటున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యకు ఆదరణ పెరగడం అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నది. ఇన్ని భయాల నడుమ ఈ సంవత్సరం ఇంజినీరింగ్‌లో 8 వేల అడ్మిషన్లు పెరిగాయి. 2019లో 46,134 మంది మాత్రమే చేరగా, ప్రవేశాలు పొందారు.

## నేను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే

### కేసీఆర్, కేటీఆర్ జీవితాంతం జైల్లోనే



**న్యూ ఢిల్లీ :** కేంద్రమంత్రి బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్లపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు.శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలి. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుంది. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉంది. విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదు?. ఫోన్ ట్యాపింగ్‌పై తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధం. ట్యాపింగ్ చేయలేదని కుటుంబ సభ్యులపై కేటీఆర్ ప్రమాణం చేయాలి. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పండి. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు.కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు. చౌకబారు ఆరోపణలు చేయడం, థర్డ్ క్లాస్ ప్రకటనలు ఆయనకు కొత్త కాదని విమర్శించారు.

## మల్లారెడ్డి సంచలనం రాజకీయాలకు గుడ్‌బై

**హైదరాబాద్, ఆగస్టు9 :** రాజకీయాలపై మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి.తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు



## ఫోన్ ట్యాపింగ్‌పై

### తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధమా.



**న్యూ ఢిల్లీ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సంచలన ఆరోపణలు చేశారు. నా ఫోన్‌ను కేటీఆరే ట్యాప్ చేయించారని నాకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్ పై తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధం.. ప్రమాణానికి కేటీఆర్ సిద్ధమా..? అని సంజయ్ సవాల్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అందరి ఫోన్లు ట్యాప్ చేశారు. సొంత పార్టీ నేతలపైనే కేటీఆర్ కు నమ్మకం లేదు. కేటీఆర్ నోటీసు లకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలు సన్న సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.మీ చెల్లెనే చెప్పింది.కేటీఅర్ చెల్లె కవిత నే తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని చెప్పింది. కేటీఆర్ నోటీసులు పంపితే నేను చట్టపరంగా సమాధానం ఇస్తాను. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బెదిరిస్తే బెదిరే వ్యక్తిని కాను. మా నాన్న పేరు చెప్పి రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని కాను. సిట్ అధికారులకు నా దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చా. సిట్ అధికారులు నిజాయితీ పరులు. కానీ, పరిమితులు తక్కువగా ఉన్నాయని సంజయ్ అన్నారు. ప్రభాకర్ రావు ఐజీ అని తప్పుడు సమాచారం కేంద్రానికి ఇచ్చారని అన్నారు.కేటీఆర్ లాగా కొంపలు ముంచె తెలివి నాకు లేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయిందని రేవంత్ రెడ్డిని విచారణకు పిలుస్తారా..? కేటీఆర్ లాగా కొంపలు ముంచె తెలివి నాకు తెలియదు. ఎస్ఐబీ దేనికోసం పనిచేయాలి.. కేవలం మావోయిస్టుల కోసం పని చేయాలి.

## రాహుల్ గాంధీకి మద్దతుగా శరద్ పవార్

### ఓట్ల చోరీపై ఈసీ సమీక్షించాలని సూచన



**న్యూ ఢిల్లీ :** దేశ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా ఊహించని విషయాలు వెలుగులోకి వస్తు న్నాయి. ప్రధా నంగా మహారాష్ట్ర రాజకీ యాల్లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శరద్ పవార్ తాజాగా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓ ప్రెజెంటేషన్ ద్వారా ఓట్ల దొంగతనం, ఫేక్ ఓటర్ల లిస్ట్ గురించి ప్రస్తావించారు. దీనిపై శరద్ పవార్ తనదైన శైలిలో స్పందించారు. సీరియస్‌గా తీసుకోవా లిఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ సమగ్రంగా పరిశీలించాలని, ఇది చిన్న విషయం కాదన్నారు. వాటిలో కర్ణాటక, మహా రాష్ట్రలలో ఎన్నికలు లేకపోయినా, దేశవ్యా ప్తంగా పద్ధతిగా జరిగే ఎన్నికల మీద ఇలాంటి అంశాలు ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఈ విషయాలను ప్రస్తావించే ముందు స్పష్టమైన అధ్యయనం చేశారని పవార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.అమెరికా ట్రంప్ విధానాలపై కూడా..దీంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై తిరిగి 25% నుంచి 50% వరకు దిగుమతి సుంకాలు పెంచే ప్రతిపాదన చేయడం పట్ల శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్‌పై ఒత్తిడి తేవాలనే ప్రయత్నం అని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ విధానాల్లో మన దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన స్వరం పెంచారు. పాకిస్తాన్ శత్రువులా మారింది, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకతో సంబంధాలు అంత మంచిగా లేవన్నారు. మనం ఈ సంబంధాలను మెరుగుపరచుకోవాల న్నారు. ప్రధాని మోదీ ఈ విషయాలను పట్టించుకోవాలని పవార్ హితవు పలికారు. మద్దతు ఇవ్వనుఅజిత్ పవార్‌తో శరద్ పవార్ కలిసి కనిపించడం, ప్రత్యేకించి కుటుంబ వేడుకల్లో కలిసి కనిపించడం రాజకీయంగా కొత్త చర్చకు తావిచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన యుగేంద్ర పవార్ నిశ్చితార్థ వేడుకలో శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కలిసి పాల్గొన్నారు.

## గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై ఈసీ వేటు





**ఢిల్లీ:** దేశంలో గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. 334 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం జాబితా నుంచి తొలిగించింది. వాటిని గుర్తింపు పొందని పార్టీలకు నిర్ధారించినట్లు ఈసీ చెప్పుకొచ్చింది. 2019 నుంచి ఆ పార్టీలు ఎన్నికల్లోనూ పోటీ చేయలేదని వివరించింది.334 పేరుకు మాత్రమే పార్టీలని, వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని ఈసీ వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలను ఈసీ గుర్తించిందని చెప్పుకొచ్చింది. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గిందని తెలిపారు. ఎన్నికల సంఘం వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా.. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలుగా కొనసాగుతున్నాయని ఈసీ స్పష్టం చేసింది.

## తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు

## అనుగుణంగానే స్థానిక ఎన్నికలు



**హైదరాబాద్ ఆగస్టు9:** స్థానిక సంస్థల ఎన్నిక లపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగు తాయని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వే షన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం, మంత్రికి రాఖీ కట్టిన సీతక్కమరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. (శనివారం) మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరిం చారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వా ర్టర్స్‌లోమంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## మాటలతో నిర్వచించలేనిది

### మా అనుబంధం : సీఎం రేవంత్



**హైదరాబాద్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్కతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సోదరి సీతక్క పట్ల ఉన్న అనురాగాన్ని ప్రతిబింబిస్తూ.. ట్విట్టర్ వేదికగా సీఎం ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.అక్షరాలతో రచించలేనిది మాటలతో నిర్వచించలేనిది%ౌ% సీతక్కతో నా అనుబంధమని, ప్రతి రాఖీ పౌర్ణమి నాడు ఆ బంధం మరింతగా వికసిస్తానే ఉంటుందంటూ.. సీతక్కతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని ట్విట్టర్ వేదికగా ఎమోషనల్ అయ్యారు సీఎం రేవంత్. తనకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ, సీనియర్ నాయకురాలు గీతారెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్‌లో వరద కష్టాలకు చెక్

**హైదరాబాద్:** గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌ను వర్షాలు వదిలిపెట్టడం లేదు. భారీ వర్షాలు( మహా నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ప్రతీ రోజు సాయంత్రమైందంటే చాలు వరుణుడు ఎక్కడ గర్జిస్తాడోనని సిటీలో జనం జంకుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో భాగ్యనగర జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. గంటల పాటు కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ వాగులను తలపిస్తున్నాయి. దారులపై వరద పోటెత్తుతుండటంతో చెరువుల్లో పడవల్లా వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పడుతున్నారు. హైదరాబాద్‌లో ఈ బాధలు ఎప్పుడు తప్పుతాయా అని ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఈ దారుణ పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం ఆలస్యంగా మేల్కొంది. ఎట్టకేలకు అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కార మార్గాలపై ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**మరిపెడ :**యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరుపుకోవడం జరిగింది ఈ కార్య క్రమంలో స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ చరణ్ గౌడ్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్, మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ నరేష్, చిన్న గూడూరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మురళి, యువజన నాయకుడు అక్కినపల్లి వెంకట్ సాయి,జిల్లా నాయకులు శ్రీపాల్ రెడ్డి మైనారిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు బోర గంగయ్య, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాష్పంగ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా నీకు మేమున్నాం.సోదర ప్రేమతో కన్నీటి ఆనంద భాష్పాల నడుమ రాఖీ వేడుకలు

**చిలువేరు సమ్మన్న కు కేసముద్రం మండల ఆడబిడ్డల.రక్షా బంధన్**
**500 మంది మహిళలు రాకీలు కట్టి చిలువేరు కు ఆశీర్వాదం**



**కేసముద్రం** .:అక్కా తమ్ముళ్ల అన్నా చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా.మన కోసం. అండగా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి .వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించుకోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు.చెల్లెమ్మా.. నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే. అందుకే వారిఅనుబంధానికి ప్రతీకగా శ్రావణమాసంలో పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ) పండగ ను జరుపుకుంటారు. అటువంటీ రక్షా బంధన్ వేడుక కి నిజమైన అర్ధం చెప్పారు.కేసముద్రం మండల మహిళా సోదరిమనులు.నేను అనాధ ను నాకు ఎవరు లేరు అనే సందర్భములో మేము వున్నాం అన్న నీకు అంటూ,రక్షా బంధన్ తో ఆ అన్న కి రక్ష గా నిలబడి నిజమైన తోబుట్టువులు కూడా చూపని ప్రేమను ఆదరణ ను చూపారు కేసముద్రం మహిళా మణులు.సమ్మిగౌడ్ ఫౌండేషన్.సమ్మన్నకు.ఆడబిడ్డల.రక్షాబంధన్.సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం మండలంలో ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకు లా ఆడపడుచులకి అన్న లా ఏ కష్టం వచ్చిన రెక్కలు కట్టుకొని వాలిపోయి వారికి అండగా నిలిచి నేను ఉన్నాను అంటూ ధైర్యం నింపుతారు.అలాంటి అన్న కష్టాల్లో మేము ఉండలేమా అని "రక్ష" బంధన్ కట్టి మరింత సోదర బంధాన్ని ఇచ్చి ఆనంద భాష్పాలు నింపారు..కేసముద్రం మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మండలం లోని వివిధ గ్రామాల నుంచి సుమారు 500 మంది మహిళలు రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు..వారి ప్రేమ అనురాగలకి మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై నా జన్మ%శీ%తా మీకు రుణపడి ఉంటానని అండగా నిలబడుతున్న ఆడబిడ్డల పాదాలకు ప్రణమిల్లి ఆశీర్వాద రక్షా ఇచ్చారు సమ్మిగౌడ్.

## దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్** :మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనం లో దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు.సంఘం గౌరవ ముఖ్య సలహాదారులు మైదం శ్రీనివాస్, ధర్మరపు శీను శనివారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కట్కూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వెల్తూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాకాంబరం, జిన్నా లచ్చయ్య, తీగల ప్రేమ్ సాగర్, మిట్ట కడుపులో మహేందర్, సహాయ కార్యదర్శులు వల్లందాసు సుధీర్ కుమార్, అంబాల కుమార్, కోశాధికారిగా ఇరుకుల్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లేతకుల గోపి ,ఈసంపల్లి సాయికుమార్, మందవిక్రమ్, ఫ్రిడ్జ్, కార్యవర్గ సభ్యులుగా మాదాసు మహేష్, జల్లి శ్రావణ్ కుమార్ , మిడతపల్లి సురేందర్, పిడమర్తి ఉపేందర్, చింత వెంకన్న, మీడియా ఇన్చార్జి తక్కెలపల్లి శ్రీనివాస్లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్కూరి ప్రసాద్ మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి, దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న నీకు మేమున్నాం సోదర ప్రేమతో రాఖీ వేడుకలు




**నారాయణపేట్ జిల్లా /**
అన్న చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నం గా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా. మన కోసం .అండ గా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి. వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించు కోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు.చెల్లెమ్మా, నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే, రక్షాబంధన్ పండుగ సందర్భంగా నారాయణపేట్ డిపో నుంచి పెద్ద జట్రం - నర్వ రూట్ లో వెళ్లే బస్సు లో ఎంతోమంది మహిళలకు ఆనందం కలగజేసిన డ్రైవర్,వెంకటయ్య మరియు కండక్టర్,నజీర్‌కు బిజ్వార్‌లో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళలు. రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు







**అమరావతి, ఆగస్టు 09, (ప్రజా వీక్షణం ) :** ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ౌ%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం**

'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు%-%గొండిగూడ, కొయ్యూరు%-%చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం%-%కొయ్యూరు జాతీయ రహదారి %-%516ఇ విస్తరణ పనులు, రాయపూర్%-%విశాఖపట్నం సెక్షన్ ఎన్హెచ్ %-%130 సీడి, భద్రాచలం%-%కుంట ఎన్హెచ్%-%30 సెక్షన్, లంబసింగి%-%పాడేరు, చింతూరు%-%మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు**

'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకితెస్తాం.' ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు**

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడ బిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.


**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



# డీసీఎం ఢీ కొట్టడం తో వ్యక్తి మృతి

**శంషాబాద్ పురపాలక పరిధిలో ఘటన**






**రాజేంద్రనగర్, ఆగస్టు 09.** డీసీఎం వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘ టన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శు క్రవారం చోటు చేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలం తొండపల్లి గ్రామానికి చెందిన మంచెర్ల సిద్ధులు గీత దంపతులు, సిద్ధులు ఉదయం తొండుపల్లి నుండి శంషాబాద్ కు తన ద్విచక్ర వాహనపై బయలుదేరి, తొండపల్లి బస్ స్టాప్ దగ్గరకు చేరుకోగానే డీసీఎం వాహనం డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంతో వచ్చి బైకును ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన దారుడు సిద్ధులు జాతీయ రహదారి 44 రోడ్డుపై పడిపోవడం తల చేతులకు తీవ్ర గాయాలై అక్కడక్కడే మరణించారని తెలిపారు. విషయం తెలుసుకున్న గీత ఘటన స్థలానికి చేరుకొని డీసీఎం డ్రైవర్ పేరు రంజాన్ సింగ్ గా అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు తెలిపారు.

# గంగుల వెంకటేష్ తన.అక్కలకు రక్షాబంధన్ కట్టి శుభ శుభాకాంక్షలు తెలిపారు





**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో గంగుల వెంకటేష్ స్వగృహం నందు వారి అక్క తన వసతిగృహానికి గంగుల వెంకటేష్ కు రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపి రాఖీని కట్టిన సందర్భంగా గంగుల వెంకటేష్ అక్క మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే నువ్వు నాకు తోడు ఉండడం కాదు నేను కూడా నీకు తోడు ఉండడం అని అక్కకు ఎప్పటికీ ఏ ఆపద వచ్చిన వెన్నంటి ఉండాలని నాలాంటి అక్కలకు నువ్వు ఏ ఆపద ఉన్నా కూడా అర సెకండ కూడా ఆగకుండా అక్కడ అందరికీ న్యాయం చేకూర్చే విధంగా నువ్వు చేస్తున్న పత్రిక విలేఖరిగా న్యాయబద్ధమైనటువంటి చెల్లెల కోరికల కోసం నీ వార్తలు ప్రతి చెల్లెకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని గంగుల వెంకటేష్ వాళ్ల అక్క మాట్లాడుతూ అన్నారు ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలకు స్వేచ్ఛ అనేది లేదు ఆ స్వేచ్ఛ కోసం అహర్నిశలు కృషి చేసి ప్రతి చెల్లి కోసం అన్నలు తోడుండాలని తెలియజేస్తున్నాను అని మాట్లాడుతూ అన్నారు

# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శంకువార్ ప్రశాంత్ వారి అన్న విజయ్, ఆడబిడ్డలతో రక్షా బంధన్ కుటుంబ సభ్యులతో జరుపుకున్నారు..

**శంకుమార్ ప్రశాంత్ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి....**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 09)** చుంచుపల్లి మండలం రుద్రంపూర్ తిలక్ నగర్ వారి స్వగృహం నందు వారి అన్న తమ్ముళ్ల సమక్షంలో ఆడబిడ్డలు మా పిల్లల తో రాఖీ కట్టి ఆశీర్వాదాలతో కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని శంకుమార్ విజయ్ నిమిషా కోరారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శంకుమార్ ప్రశాంత్ మాట్లాడుతూ వారి సతీమణి శంకుమార్ సౌమ్య శ్రీ ఆశీస్సులు ఎప్పటికీ ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు ఇప్పటికీ ఉంటాయని కోరారు. ఈ కార్యక్రమంలో శంకువార్ శివరాం రఘునాథ్, రాహుల్, వినయ్, అరుణ్, లలిత శామాదేవి పూజ మౌనిక అమ్ములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరిపెడ మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ఆర్థిక సాయం




**మరిపెడ** :ఇటీవల మరణించిన ఉల్లేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లి చర్మ మల్సూర్ కూతురు మణిదీప మూడవరోజు కర్మకు గాను మరిపెడ మండల కుమ్మర సంఘం నుండి 25 కేజీల బియ్యం అందజేసి వారి కుటుంబానికి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు కొయ్యడ రామయ్య సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య మరిపెడ మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు అల్వాల ఉపేందర్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న కోశాధికారి పాల బిందెల సోమయ్య అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్ మండల బాధ్యులు కొలి చర్మ ఉప్పలయ్య మరియు కొలీ చల్మా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి

**భోపాల్, ఆగస్టు9:** దేశవ్యాప్తంగా శనివారం రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఓ చెట్టుకు రాఖీ కట్టారు మంత్రి శివరాజ్. వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని, పక్షులు..ఇతర జీవాలు కూడా చెట్లను జీవాధారంగా భావిస్తాయని ఆయన అన్నారు. చెట్టుకు రెండు రాఖీలు కట్టిన ఆయన.. హారతి కూడా ఇచ్చారు. ఆ తర్వాత కొందరు మహిళలు, అమ్మాయిలు.. మంత్రి శివరాజ్‌కు రాఖీ కట్టారు. ఆ ఆడపడుచులను ఆయన ఆశీర్వదించారు.

# 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**

**(కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 09):** ఈనెల 14వ తేదీన కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసి లో రజాక్ పర్యటిస్తూ కార్మికులతో కలిసి మాట్లాడారు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈనెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి,భీముడు,పోశం శ్రీనివాస్, కొమురయ్య భరత్ సీతారామరాజు వసంత కుమార్ నాగమోహన్ దుర్గా సింగ్, రవీంద్ర రావు,లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు





# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్**





**రాజేంద్రనగర్, ఆగస్టు 09,** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్ దంపతులు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే చేతికి రాఖీ ని కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనగానే అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక ఎంతో గొప్పగా తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నాచెల్లెళ్ల ఆప్యాయతను అనురాగాన్ని పంచుకున్నటు వంటి పండుగ రాఖీ పౌర్ణమి అని ఆయన అన్నారు. అన్నా చెల్లెళ్ల బంధం ఎప్పటికి సుఖ సంతోషాలతో ప్రేమ ఆప్యాయతలతో అనురాగాలతో కొనసాగాలని కోరుతున్నామని అన్నారు.

# పోకిరీల బెండు తీస్తున్న షీటీమ్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు9:** ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాల తనిఖీ

**విశాఖ,ఆగస్టు9:** సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాలను ఫైవ్‌మాన్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తున్నారు. గత ఏడాది కడప ప్రాంతానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్న భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని ఆభరణాలు మాయమయ్యాయని, వాటి నిజాలు నిగ్గు తేల్చాలని దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లం రాజు ఈ ఏడాది జనవరి 17, 18 తేదీల్లో రికార్డులను పరిశీలించా రు. ఆలయం, పద్మనిధి, ట్రెజరీలో ఆభరణాలను తూనికలు వేసి రికార్డులను సిద్ధం చేశారు. కానీ ఆభరణ ప్రదర్శనశాలలోని వస్తువులు తనిఖీ చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రక్రియను పూర్తిచేయాలని విజయనగరం మాన్సాస్, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాద్ చైర్మన్‌గా ఫైవ్‌మాన్ కమిటీని నియమించారు. ఈ మేరకు ఫైవ్‌మాన్ కమిటీ శనివారం ఆభరణాలు తనిఖీలు చేపట్టారు.

# 1,50,159 కోట్లకు పెరిగిన భారత రక్షణరంగ ఉత్పత్తులు

**న్యూఢిల్లీ, ఆగస్టు9:** భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.1,50,590 కోట్లకు పెరిగింది. ఇది 2023-24లో ఉన్న రూ.1.27 లక్షల కోట్లతో పోలిస్తే 18 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతేకాదు, ఈ పెరుగుదల 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి చూస్తే, ఏకంగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుంది. అప్పట్లో దీని విలువ రూ.79,071 కోట్లుగా ఉంది. ఈ మైలురాయిని సాధించడంలో రక్షణ ఉత్పత్తి శాఖ, ఇంకా డీపీఎస్‌యులు, ప్రభుత్వ రంగ తయారీదారులు, ఇంకా ప్రైవేట్ పరిశ్రమలతో సహా అందరి సమిష్టి కృషిని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఇది భారతదేశ రక్షణ పారిశ్రామికరంగ పెరుగుదలకు స్పష్టమైన సూచికగా మంత్రి అభివర్ణించారు. ఢిల్లీలో ఈ మేరకు రక్షణ మంత్రి వివరాలు వెల్లడించారు. మోదీ సర్కారు తీసుకొచ్చిన ఆత్మనిర్భర్ భారత్ కింద రక్షణ తయారీలో స్వయం సమృద్ధిని ఈ పెరుగుదల నొక్కి చెబుతోందని కేంద్ర మంత్రి అన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, భారతదేశ అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే రక్షణ పారిశ్రామిక సముదాయాన్ని సృష్టించడంపై చూపిన ప్రాధాన్యత ఈ సానుకూల ఫలితాలను అందించిందని మంత్రి తెలిపారు. డీపీఎస్‌యులు, ఇతర ఆయుధాలు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 77 శాతం వాటాను కలిగి ఉండగా, ప్రైవేట్ రంగం 23 శాతం వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 23 శాతానికి పెరిగిన ప్రైవేట్ రంగం వాటా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థలో తన పాత్రను వెల్లడిచేస్తుంది. గత దశాబ్దంలో విధాన సంస్కరణలు, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, స్వదేశీ తయారీపై వ్యూహాత్మక ముందుచూపు కారణంగా రక్షణ పరిశ్రమలోని ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలు రెండూ స్థిరమైన వృద్ధిని ప్రదర్శించాయి.

# ప్రమాదానికి గురైన రక్షణ విమానం

**ముంబై, ఆగస్టు9:** మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పూణె జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో శనివారం ఉదయం ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో శిక్షణ విమానం గాల్లో ఉండగా అందులోని టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లు పైలట్ గుర్తించారు. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ల్యాండింగ్ తర్వాత ముందు చక్రం ఊడిపోయింది. దీంతో విమానం ట్యాక్సీవే నుంచి అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్ అవతలివైపుకు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడ్డట్లు వివరించారు.

# మంగళగిరి మహిళలే నా అక్కచెల్లెళ్లు: లోకేశ్

**గుంటూరు,ఆగస్ట్9:** సోదరి లేని తనకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు అని మంత్రి లోకేష్ అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకొని ఉండవల్లిలోని మంత్రి నివాసంలో మంత్రి లోకేష్‌కు మంగళగిరి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ... రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయన్నారు. మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. మంగళగిరిలో త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్ల ఏర్పాటు-, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం ‘ అని అన్నారు.

# పోలీసులకు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత

**విశాఖపట్టణం,ఆగస్ట్9:** రక్షాబంధన్ పండుగ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోం మంత్రి అనిత రాఖీ కట్టారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు మంత్రి అనిత ఆటోలో ప్రయాణించారు. ఆటోడ్రైవర్ గిరీష్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు.

# ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిపై కేసు నమోదు

**కడప,ఆగస్ట్9:** వైసిపి కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు- పలువురు వైసీపీ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. మరోవైపు, పులివెందుల మండలం తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అయితే పార్టీ మారినందుకు అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అవినాశ్ పీఏ రాఘవరెడ్డిలతో పాటు- తమ గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిలు తనను తీవ్రంగా బెదిరించారని విశ్వనాథరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ కాల్ డేటాను కూడా పోలీసులకు అందజేశారు. విశ్వనాథరెడ్డి ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. 41ఏ కింద నిందితులకు నోటీ-సులు ఇచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కరరెడ్డి, శివశంకర్ రెడ్డి బెయిల్ షరతుల మేరకు హైదరాబాద్ లో ఉన్నారు. దీంతో, పులివెందుల పోలీసులు హైదరాబాద్ కు వెళ్లి వారికి నోటీ-సులు అందించారు. మూడురోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీ-సులో పేర్కొన్నారు. మిగిలిన నిందితులకు పులివెందులలోనే నోటీ-సులు అందించారు.

## అల్లూరి: చెల్లిపోని బంధం మీదమ్మ



**అల్లూరి జిల్లా :** తోబుట్టువులు ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ కష్టాల్లో తోడుగా నిలుస్తానంటూ సోదరులు చెప్పే మాట సోదరికి కొండంత బలాన్ని ఇస్తుంది. చిన్ననాటి నుంచి ఇద్దరు మధ్య గిల్లికజ్జాలు, అల్లరి చేష్టలు, కోపతాపాలు, ఎన్నున్నా.... ఎవరికి ఇబ్బంది కలిగిన మరొకరు తల్లడిల్లిపోతారు. కళ్ళు చమగులుతాయి, ప్రేమలు ఆప్యాయతలు కలబోత వీరి బంధం, మరి మరి రక్షాబంధన్ కు మీకు రాఖీ కట్టిన కామెంట్ చేసి విషెస్ చెప్పండి.

## ధర్మాజీ గూడెంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**ఏలూరు జిల్లా** : ధర్మాజీ గూడెం గ్రామంలో చింతల పూడి శాసనసభ్యులు గౌరవనీయులు సొంగా రోషన్ కుమార్ శనివారం జక్కుల లోహిత్ సాయి కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో ధర్మాజీగూడెం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డతీగల: ఏజెన్సీలో జోరుగా వరి ఊడ్పులు



**అల్లూరి జిల్లా :** గత రెండు రోజులుగా అడ్డతీగల పరిసర గ్రామాలలో వర్షం కురవడం తో వరి పంట ఊడ్పులు ఇప్పటికిప్పుడు ఊపందుకుంటున్నాయి. గుండోలు, కోనలోవ,వీరభద్రపురం, కినపర్తి,చేనుపాకలు తదుపరి గ్రామాలలో 300 ఎకరాల్లో ఉడ్పులు జరిగాయని రైతులు తెలిపారు. దూసరపాము, అప్పలరాజుపేట,రాజవొమ్మంగి గ్రామాలలో బాటు చెరువుల కింద ఉన్న పొలాల్లో కూడా ఉడుపులు జరుగుతున్నాయని తెలిపారు.

## రాచాను పల్లి సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైన పాము రాయి రఘును ఘనంగా సన్మానించిన మండల నాయకులు



**అనంతపురం** :రాప్తాడు నియోజకవర్గం అనంతపూర్ రూరల్ మండలం రాచానపల్లి సింగల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పాముర్రాయి రఘు ని సన్మానం చేయడం జరిగింది మండల నాయకులు వాల్మీకి సంఘం మాజీ అధ్యక్షుడు పాపంపేట పేరం హరి, కస్టర్ ఇంచార్జ్ రాగే మురళి, టిడిపి బీసీ సెల్ వాల్మీకి బోయ సాధికార కమిటీ, తలారి సాకే బ్రహ్మ, నాగభూషణ్ చౌదరి తాటిచెర్ల బోయ శంకర్,ఎన్ ఎన్ కుంట తిరుపాల్,ఇటుకులపల్లి బోయ తిమ్మప్ప, ఉప్పరపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బోయ నరేష్, మత్స్యకారుల జిల్లా డైరెక్టర్ కందుకూరు బోయ బాలకృష్ణ, కొడిమి ప్రజా చైతన్య కాలనీ నారాయణప్ప తలారి రామలింగ, ఆటో కాలనీ బాలకృష్ణ,జ్యోతి బస్ కాలనీ, పోతుల సురేష్, గ్యాస్ మురళి, పూజారి నాగేంద్ర, తాటిచెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు, శివ, డీలర్ బాలు, జయ, హరి, ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, అందరూ కలిసి గౌరవపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించడం జరిగింది జరిగింది

## రాజవొమ్మంగి,: హైవేపై రెండు కారులు ఢీ



**అల్లూరి జిల్లా :** రాజ వొమ్మంగి మండలం దోసరపాము గ్రామం సమీపంలో హైవేపై శనివారం సాయంత్రం రెండు కార్లు ఢీకొన్నాయి. ఎదురెదురుగా ప్రయాణి స్తున్న కార్లు ఢీకొనడంతో నలుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయ పడ్డారని స్థానికులు తెలిపారు గాయపడిన వారు రాజవొమ్మంగిలో ఒక శు భకార్యానికి వచ్చి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు..





**అనంతపురం** :అనంతపురం నగరం లోని రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఆర్థిక. ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నా విజయంలో అక్క, చెల్లెమ్మల పాత్ర ఎంతో ఉంది రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం** :అనంతపురం లోని ఎమ్మెల్యే నివాసంలో రాఖీ కట్టిన సోదరీమణులుఅర్బన్ టీడీపీ కార్యాల యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలుజరుపుకున్నారు ఈ సందర్భగా ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున వచ్చిన మహిళలునా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ని గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు.దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## అక్క చెల్లెమ్మలకు అన్నగా అండగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్





**అనంతపురం** :ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో.ఆడపడుచులకు బాసటగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ జనసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా రక్షాబంధన్ వేడుకలు.టీ.సీ.వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం సప్తగిరి సర్కిల్ కార్యాలయం వద్ద మహిళలకు చీరలు పంపిణీ.జనసేన పార్టీ అధిష్టానం పిలుపు.జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ సూచనలతో అక్క చెల్లెమ్మలకు చీరలు పంపిణీ. మహిళల పక్షపాతి ప్రభుత్వం మాది.కూటమి ప్రభుత్వంలో ఆడపడుచులకు అండగా దీపం 2, ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం. ఆగస్టు 15న స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలుచేస్తామని త్వరలో మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిన్ని పథకాలు అమలు చేస్తాం.అనంతపురము అహుడ ఆధ్వర్యంలో పింక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టబోతున్నాం.టి.సి.వరుణ్ కి రక్షాబంధన్ శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంత మహిళా లోకం ఆడపడుచులతో సందడిగా కనిపించిన అనంతపురము పార్టీ కార్యాలయం. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు శ్రీమతి.జయమ్మ,అవుకు విజయకుమార్, నగర కార్యదర్శి లాల్ స్వామి, వీరమహిళ శ్రీమతి.శైలజ కుమారి, నాయకులు రామాంజనేయులు పవనిజం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు





**అనంతపురం** :వైయస్సార్సీపీ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు అనంతపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించి ,వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాసులు నాయక్ గారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ను సెలవు దినంగా ప్రకటించాలని, ఎన్ని పార్టీలు ప్రభుత్వాలు మారిన గిరిజన తలరాతలు మారలేదని, ఆగస్టు 9న అంతర్జాతీయ గిరిజన దినోత్సవం సెలవుదినంగా ప్రకటించాలని, ఐక్యరాజ్యసమితి జీవో ఇచ్చినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కి, గిరిజన హక్కులను పూర్తిగా కల రాస్తున్నారని ఆయన మీడియాతో మాట్లాడారు . మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు లక్షల ఎకరాలు భూమిలేని నిరుపేద గిరిజన రైతులకు దాదాపు లక్ష 50 వేల మంది రైతులకు పట్టాలి ఇవ్వడం జరిగింది, కూటమి పురుగుతో ఏర్పడినప్పటి నుంచి గిరిజనులకు ఎటువంటి సంక్షేమ పథకాలు గాని, నిరంతరం, గిరిజనుల పట్ల గిరిజన వర్గాల పట్ల, నిర్లక్ష్యం చేస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గిరిజన హక్కులను కాల రాస్తే గిరిజనులుగా గిరిజన సంఘాలుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి హక్కులు సాధించుకుంటామని తెలియజేశారు వైఎస్ఆర్సిపి పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థ నాయక్ సాకే చిరంజీవి వైయస్సార్సీపి స్టేట్ అధికార ప్రతినిధి సాకే శ్రీనివాసులు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు, గుజ్జల శివయ్య ఎస్టీ సెల్ సిటీ ప్రెసిడెంట్, రాజు నాయక్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జి శివయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఆనంద్ ఎస్టీ సెల్ కార్యదర్శి సాకే లక్ష్మీనారాయణ ససింగనమల నియోజకవర్గ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ వి ఈరన్న టౌన్ జనరల్ సెక్రెటరీ సూర్య నాయక్ జి ఎస్ ఎస్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు, సుంక నాయక్ ఎస్టీ సెల్ నాయకులు, ఎస్, హరి నాయక్ ఎస్టీ ఎస్సీ.కమ్యూనిటీమెంబర్ ,రామాంజినేయులు ఉప సర్పంచ్ రాగులపాడు,గుజ్జల శివ, మాజీ టీటీడీ బోర్డు మెంబెర్ అశ్వర్ధ్ నాయక్ శోభ బాయి జిల్లా ప్రధాన కార్యదర్శి , మోహన్ నాయక్, గుజ్జల వీర ,తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఎన్.టి.ఎస్.ఒ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

### అకడమిక్ ప్లానే కీలకం:ఎ.జి.యం డి. రమణయ్య



**రాయచోటి** :స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ జాతీ యస్థాయిఫలితాల్లో అనూహ్య ఫలితాలు సాధించి వివిధ విభాగాల్లో బహుమతులమోత మ్రోగించారని కడప డివిజన్ ఎ.జి.యం డి.రమణ య్య అన్నారు.ఈ సందర్భంగా శ్రీచై తన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్,కడపరోడ్డులోని సమావేశమంది రంలో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రదానోత్సవకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ పోటీపరీక్షలు ఏవైనప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాల పరంపర కొనసాగుతూనే ఉంటుందని,అందుకుకారణం శ్రీ చైతన్యవిద్యాసంస్థలు ఎప్పటికప్పుడు రూపొందిస్తున్న వివిధ అకడమిక్ ప్రోగ్రామ్స్,మైక్రో లెవెల్ టీచింగ్ తోబాటు అంకిత భావంతో పనిచేసే అనుభ వజ్ఞులైన అధ్యాపక బృందం ముఖ్య కారణమని అన్నారు.అనంతరం విజేతలకు ల్యాప్ టాప్ లు ట్యాబ్ లు నగదు బహుమతులతో బాటు మెడల్స్ మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.అంతకుముందు ఆర్.ఐ మహబూబ్ బాషా మరియు ప్రిన్సిపాల్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సి పాల్స్ కళాభారతి,శివార్జున రెడ్డి,నరేంద్ర,బివి ప్రసన్నకుమారి, రాధిక,వైఎస్ ప్రిన్సిపాల్స్ జీవానందం,సెలీన,ఎ.ఒ వెంకట్రా జు,రామ నాధ్,రవి,ధన, రెడ్డిశేఖర్,డీన్ లు, అల్లాబక్ను,సురేష్,ప్రసాద్,శ్రీనివా సులు,ప్రైమరీ ఇన్చార్జిలు నాగ ప్రియ,నస్రీన్ బాను,శశికళ,ప్రమీ ల,రేష్మ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈనెల 12,13 తారీకులలో జరుగు జిల్లా 25 వ,మహాసభలను జయప్రదం చేయండి పెద్దయ్య



**అనంతపురం :** సింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ! భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల క్రితమే భారతీయులను, బ్రిటిష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని కుల వివక్షత, మతం మూఢవిశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదోలేనందుకు విరోచిత పోరాటాలు నడిపిన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐపార్టీ, 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లేని కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి సంపూర్ణ స్వసంత్రం కోసం సోషలిజం స్థాపనకై కష్టజీవుల రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, దేశంలో అనేక ప్రజాహిత చట్టాలైన భూ సంస్కార్న చట్టం, రాజభరణాలు రద్దు, వెట్టి శాఖరి విముక్తి, జమీందారీ జాగిర్దారి విధానాలను రద్దు వివిధ పోరాటాలు సాగించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 25వ మహాసభలు అనంతపురం నగరం నందు ఈనెల 12,13 తేదీలలో జరుగును.25వ, మహాసభలకు మండల వ్యాప్తంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు, ప్రజా సంఘాలు బడుగు బలహీన వర్గాల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చెప్పి పుట్లూరు మండల సమితి ద్వారా కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శిలు, పెద్దిరాజు, బాలు, మండల కార్యవర్గ సభ్యులు, ఓబుళపతి,నడిపి నారాయణ దేవరాజు తదితరులు.

# జిల్లా ప్రజలకు రక్షా బందన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్ జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ పి ఎల్



**అనంతపురం ఆగస్టు :** జిల్లాలోని సోదర సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐ పి ఎల్ రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించా రు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని... రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి క్షేమంగా... సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారన్నారు. సోదర సోదరీ మణుల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. వీరి అనురాగానికి సంకేతమైన ఈ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ ఐ పి ఎల్ కోరారు.

# ఎర్ర గుంట పాలెంగ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం





**ఏలూరు జిల్లా**

చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శాసనసభ్యులు రోషన్ కుమార్ గారు హాజరయ్యారు, ముందుగా ర్యాలీలో పాల్గొని విగ్రహా లకు పూలమాలవేసి, ఆదివాసి జండా ఎగరవేశారు.ఆ తర్వాత ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ప్రసంగించారు ఈ కార్యక్రమం లో ఆంధ్ర,తెలంగాణ నుంచి నాయక్ పోడ్ నాయకులు ప్రజలు మరియు చింతలపూడి మండలం పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పిఏ అబ్రర్ హుస్సేన్కి మాతృవియోగ


**ఏలూరు జిల్లా**



ఉదయం శాసన సభ్యుల వారి PA అబ్రర్ హుస్సేన్ అమ్మగారు దేవుని సన్నిధికి చేరారు అన్న విషయం తెల్సుకుని ఏరియా హాస్పిటల్ కి వెంటనే శాసన సభ్యులు, అయన సతీమణి విజయ సొంగా వెళ్లి అబ్రర్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు, అమ్మగారికి దేవుని రాజ్యం లో చోటు ఉండాలని, విడచివెళ్లిన కుటుంబ సభ్యులకు ఓదార్పు ను ప్రసాదించాలని దేవుని కోరుకుంటున్నాను అని తెలియజేసారు.

# 14నెలల్లో రూ.1.75కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించాం :ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం :**ఇది సీఎం చంద్రబాబు కి అనంతపురం అర్బన్ నియోజవర్గంపై ఉన్న ప్రేమకు నిదర్శనంసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ టీడీపీ కార్యాలయంలో 6మందికి 6.47లక్షలు చెక్కులు అందజేశారు ఇప్పటి వరకు 15విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామని ఎమ్మెల్యే దగ్గుపాటితెలిపారు

గత ఐదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి సాయం అందలేదని తొలి సంతకంతోనే కీలక హామీలు నెరవేర్చారులోటు బడ్జెట్ లో ఉన్నా రాష్ట్రంలో రోడ్లన్నీ మరమ్మతులు చేశామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు సుపరిపాలన తొలి అడుగు ద్వారా లక్ష కుటుంబాలను కలుసుకున్నామని ఏ ఇంట చూసినా ప్రభుత్వ పనితీరుపై మంచి స్పందన కనిపించిందని మరో వారం రోజుల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటిఅన్నారు ఇప్పటికే తల్లికి వందనం అన్నదాత సుఖీభవా గ్యాస్ సిలిండర్లు అందజేశామని కరవు ప్రాంతమైన అనంతలో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేశామని గతం కంటే రెట్టింపు స్థాయిలో హంద్రీనీవా నీరు వస్తోందని డంపింగ్ యార్డ్ లో చెత్త తరలించే ప్రక్రియ వేగంగా సాగుతోందని అక్టోబర్2 నాటికి ఇది పూర్తి చేస్తాంఅని ఎమ్మెల్యే దగ్గుపాటిఅన్నారు

# అధిక వడ్డీలపై కఠిన చర్యలు తీసుకోండి.ఎంతటి వారైనా ఉపేక్షించవద్దు ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం :**వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన ఇచ్చారు ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన సీఐ మర్యాదపూర్వక భేటి అయ్యారువన్ టౌన్ పరిధిలో ఉన్న అంశాల గురించినూతన సిఐ తో చర్చించారు తో చర్చించారుఇటీవల కాల్ మనీ కేసుల నమోదుపై ప్రత్యేకంగా ప్రస్తా వించారు అమాయక ప్రజలను అధిక వడ్డీలతో వేధిస్తే ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే సూచన ఇచ్చారు.శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దన్న ఎమ్మెల్యే తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన సీఐ కి మాట ఇచ్చారు

# శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు

### (10 ఆగష్టు "ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం" సందర్భంగా)

'బయోఫ్యుయల్' లేదా 'జీవ ఇంధనం' అనే పదం 'బయోమాస్' నుంచి ఆవిర్భవించింది. మొక్కలు, ఆల్గేలతో పాటు పునరుత్పాదక జీవ వనరుల నుండి ఉత్పత్తి చేసిన ఇణధనాలను "బయో ఫుయల్స్" లేదా "జీవ ఇంధనాలు" అంటాం. సౌర, పవన, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సవాళ్లకు సరైన సమాధానంగా జీవ ఇంధనాలు పరిష్కారాలను అందిస్తున్నాయి. జీవ ఇంధనాల్లో ముఖ్యమైనదిగా 'బయోడిజిల్'ను గుర్తిస్తున్నారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వులు వంటి పునరుత్పాదక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన ద్రవ ఇంధనమే బయోడిజిల్ అని పిలువబడుతున్నది. పెట్రోల్ లేదా డిజిల్ లాంటి శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బయోడిజిల్ వాడబడుతున్నది. చక్కెర, స్టార్చ్, కూరగాయల నూనె, ఆల్గల్ బయోఫుయల్, బయోబ్యుటనాల్, వుడ్ – పెల్లెట్ ఫుయల్, జంతువుల కొవ్వుల లాంటి ఆహార వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన బయో ఇంధనాల్లో బయోడిజిల్, బయో ఇథనాల్ (ఆల్కహాల్), బయోగ్యాస్, బయోహైడ్రోజన్, కూరగాయల నూనె, బయోఈథర్, బయోమాస్ లాంటివి వస్తాయి.

**బయోఫుయల్స్ తయారీ కేంద్రంగా యూఎస్:**

నేడు అమెరికా అతి పెద్ద బయో ఇంధన ఉత్పత్తిదారుగా నిలుస్తున్నది. బయో ఇంధనాలకు భారతదేశంలో ఆశాజనకమైన ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. వాతావరణ ప్రతికూల మార్పులు, హరిత గృహ వాయు ఉద్గారకాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాలకు తగిన ప్రత్యామ్నాయంగా బయోఫుయల్స్ నిలుస్తున్నాయి. జీవ ఇంధనాలను రవాణా, హీటింగ్, విద్యుత్తు ఉత్పత్తులకు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ లేదా పరిశ్రమల వ్యర్థాలు, వ్యాపారాలు, మునిసిపాలిటీల నుంచి ఉత్పన్నం అవుతున్న సేంద్రీయ వ్యర్థాల నుంచి బయో ఇంధనాలను తయారు చేయడం వల్ల వాతావరణ సానుకూల మార్పులకు కూడా అవకాశం ఉంటుంది. శిలాజ ఇంధనాలతో పోల్చితే పర్యావరణ హిత ప్రత్యామ్నాయ ఇంధనాలుగా జీవ ఇంధనాలను వాడకం క్రమంగా పెరుగుతోంది.

**పలు రకాల జీవ ఇంధనాలు - ప్రధాన ప్రయోజనాలు:**

సాంప్రదాయ బయో ఫుయల్స్ వనరులుగా చక్కెర, కూరగాయల నూనెలు, జంతు కొవ్వులు వాడడం అనాదిగా జరుగుతున్నది. మొదటి తరం బయోఫుయల్స్‌గా బయోడిజిల్, వెజిటెబుల్ ఆయిల్, బయోమాస్ వినియోగం జరుగుతున్నది. రెండవ తరం బయోఫుయల్స్‌గా వ్యవసాయ లేదా ఇతర వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న ఇథనాల్, బయోడిజిల్ లాంటివి వాడబడుతున్నాయి. మూడవ తరం బయో ఫుయల్స్‌లో ఆల్గేల నుంచి తయారు చేసే బ్యుటనాల్, నాలుగవ తరంలో జెనెటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో తయారు చేసే జీవ ఇంధనాలు వస్తాయి. జీవ ఇంధనాలను రవాణా, విద్యుత్తు ఉత్పత్తి, హీటింగ్ (వుడ్ పెలెట్స్), పరిశ్రమలు, ఏవియోషన్(బయో జెట్ ఫుయల్), వ్యవసాయం (బయో మాస్), సముద్ర రవాణా (బయో డిజిల్/ఇథనాల్) లాంటి రంగాలు వినియోగిస్తున్నాయి. పునరుత్పాదక, కార్బన్ లేదా గ్రీన్ హౌజ్ వాయు ఉద్గార రహిత, శక్తి భద్రత కలిగిన, వ్యర్థాల వినియోగం, ఉద్యోగ కల్పన, అందుబాటులో వనరులు, ఆర్థికాభివృద్ధి లాంటి పలు ప్రయోజనాలను కల్పిస్తున్న జీవ ఇంధనాలను ప్రోత్సహించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించాలి.శిలాజ ఇంధనాలతో పోల్చితే వాతావరణ సానుకూల జీవ ఇంధనాల ఉత్పత్తి పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకోవలసి ఉన్నది. తరగని ఇంధన వనరులతో పాచు బయో ఫుయల్స్ వాడకాన్ని, ఉత్పత్తులను పెద్ద ఎత్తున చేపట్టవలసి ఉన్నది వ్యవసాయ వ్యర్థాలను సాగు క్షేత్రాల్లో కాల్చడానికి బదులుగా బయో ఫుయల్స్ తయారీలకు వినియోగించడం సముచితంగా ఉంటుందని గమనిద్దాం, భారత్‌లో కూడా పెద్ద ఎత్తున జీవ ఇంధనాలను ఉత్పత్తి చేద్దాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

# 'అడవికి రాజు' అంతరించనున్నదా !

### (10 ఆగష్టు "ప్రపంచ సింహాల దినం" సందర్భంగా)

'అడవికి రాజు' లేదా 'కింగ్ ఆఫ్ ఫారెస్ట్'గా సింహానికి పేరుంది. గంభీరంగా ఉండే సింహాన్ని చూస్తే భయం కలుగుతుంది. అతి ధైర్యం, కండ బలం కలిగిన సింహారాజు వల్ల అడవుల్లో జీవ వైవిధ్యత స్థిరంగా ఉంటుంది. ఎనిమిది కిమీల వరకు వినిపించే విధంగా గర్జిస్తుంది సింహం. గుంపులు గుంపులుగా సమతల, పచ్చిక బయళ్లలో జీవించే సింహాలు అతి పెద్ద పిల్లుల (బిగ్ క్యాట్స్) వర్గంగా గుర్తించారు. ఆకులు, అలములు తినే శాకాహార జంతువులతో హరిత క్షేత్రాలు తరిగిపోతాయని, ఇలాంటి శాకాహార జంతువులను వేటాడి తను ఆహారంగా తీసుకుంటూ సింహాలు ఇతర అటవీ జంతువుల జనాభాను నియంత్రించడానికి దోహదపడుతుంది. సగటున మగ సింహాలు 418 పౌండ్ల బరువు, ఆడ సింహాలు 277 పౌండ్ల బరువును కలిగిన సింహాలు ఒకే సారి దాదాపు 90 పౌండ్ల మాంసాన్ని తినగలవు.

**అంతరించే జాతుల జాబితాలో సింహాలు !**

దాదాపు 10 – 14 ఏండ్లు జీవించగలిగిన సింహాల జనాభా ప్రపంచవ్యాప్తంగా క్రమంగా తగ్గడం ఫలితంగా అంతరించే ప్రమాదం ఉన్న జంతువుల జాబితాలో సింహం కూడా చేరనుందనే విషయం విచారకరం. ప్రపంచవ్యాప్తంగా సింహాల జనాభా 20,000 నుంచి 35,000 వరకు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2001 నుంచి నేటి వరకు ఆఫ్రికన్ సింహాల జనాభా 43 శాతం వరకు పడిపోవడం గమనించారు. భారత ప్రభుత్వ చొరవతో ఇండియాలో కనిపించే ఏసియటిక్ సింహాల జనాభా క్రమంగా పెరుగుతూ నేడు 891 వరకు చేరడం జరిగింది.జీవ వైవిధ్యం కాపాడడానికి విధిగా సింహాల జనాభాను కాపాడుకోవలసిన అగత్యం ఏర్పడడంతో ప్రతి ఏట 10 ఆగష్టు రోజున "ప్రపంచ సింహాల దినం" లేదా "వరల్డ్ లయన్ డే" పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది.

**సింహాల జనాభా తగ్గడానికి కారణాలు :**

సింహాల జనాభా క్రమంగా తగ్గడానికి కారణాలుగా అడవుల నరికివేత లేదా సింహాల ఆవాసాలు కుచించుకుపోవడం, అవసర ఆహారం దొరక్కపోవడం, ప్రతికూల వాతావరణ మార్పులు, మానవులు– వన్యప్రాణుల మధ్య ఘర్షణ, మానవ అక్రమ వేట, పౌర సమాజ అవగాహన రాహిత్యం లాంటి అంశాలను గుర్తించారు. ప్రపంచ సింహాల దినం వేదికగా ఈ అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వాలు ప్రత్యేక సింహాల అభయారణ్యాలను ఏర్పాటు చేసి సింహ జాతిని రక్షించడానికి సత్వర చర్యలు తీసుకోవడం అనివార్యంగా తోస్తున్నది. భారత ప్రభుత్వం "ప్రాజెక్టు లయన్ ఏ 2047" పథకాన్ని అమలు పరచడంలో సింహాల సంఖ్య క్రమంగా పెరగడం జరుగుతోంది. సింహాల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటలను కట్టడిచేయడం, ప్రజలకు అవగాహన కలిపించడం, సింహాల అభయారణ్యాలను నిర్వహించడం, సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేయడం, సుస్థిర పర్యాటకం, సింహాల రక్షణకు అవసరమైన నిధులను విరాళాల రూపంలో జంతు ప్రియుల నుంచి సేకరించడం లాంటి చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి.గంభీరంగా ఉండే సింహాల జనాభా కాపాడుకోవడానికి ప్రతినబూనని యెడల రానున్న రోజుల్లో సింహాలు అంతరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తు తరాలకు సింహ జాతులను అందించడానికి సత్వరమే పటిష్ట ప్రణాళికలు అమలు పరచాలి, రేపటి తరానికి సింహ రాజులను బహుమతులుగా ఇవ్వాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పరిటాల వారి ఇంట రక్షాబంధన్ సందడి తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం :**మాస్టర్ పరిటాల రవీంద్రకు రాఖీ కట్టిన సోదరీమణులుతన జీవితంలో సోదరుల సహకారాన్ని మరువలేనన్న సునీతఅన్నారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంట రక్షా బంధన్ సందడి కనిపించింది. అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీ, కిరణ్, రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, గన్ మెన్లకు రాఖీ కట్టారు. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



వీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి



సోదరుల సహకారమేనన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ, సంక్షేమం కోసం కూటమి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# గిరిజన భవనంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసి తెగల జాతుల ప్రజలందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**అనంతపురం :** అనంతపురం పాతఊరు గిరిజన భవనంలో జరిగినటువంటి ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి మెమొంటో ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన గిరిజన సంక్షేమ అధికారులు గిరిజన సంఘ నాయకులు ఈ సందర్భంగా సాకే వీరాంజనేయులు మాట్లాడుతూ.అనంతపురం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అధికారులు స్పందించి ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఆర్ఓ ఎమ్మార్వో ఆర్ఓ గిరిజన సంఘ నాయకులు,పెద్ద ఎత్తున ఎరుకులకులస్తులు



లంబాడి కులస్తులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని.తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్



రాష్ట్ర అధికార ప్రతినిధిఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే వీరాంజనేయులు తెలిపారు

# సింగనమల క్రాస్ లో శ్రావణ శనివారం అన్నదాన కార్యక్రమం







**అనంతపురం:**మూడవ శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ ఋషి శృంగ మహాముని శింగనమల చెరువు నిర్మాత శ్రీ రంగరాయ వారి పేరు మీద ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమము శింగనమల క్రాస్ లో నిర్వహిస్తున్నట్లు జె రాంచరణ్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు అలాగే పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు అందజేస్తున్న గోవిందరాయనపేట ఏకుల ఆది కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శనివారం అన్నదాన దాతలు నగేష్ సి ముత్యాలు ఆదినారాయణ చాకలి మునీంద్ర వారి ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం జరిగాయి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు నరేష్ పెద్ద వెంకటప్ప,శంకర గంగరాజు గురు స్వామి జై రాముడు పత్ర ప్రసాదు మోహన వెంకట్ రాముడు ఋశింగమయ్య,టెంకల నారాయణస్వామి,నల్లప్ప ఎర్రప్ప ఎర్రి స్వామి, ఆదిరెడ్డి, ఆదినారాయణ, శేష,వడ్డే బాలన్న రాజు,రైతులు స్వామివారి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

ప్రజావీక్షణం
దినపత్రిక

# గోడకూలి ఏడుగురు మృతి, మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు



**ఢిల్లీ, ఆగష్టు 9 :** దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలకు గోడకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. హస్తినలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. ఢిల్లీలోని హరినగర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మందిని రక్షించారు, తీవ్రంగా గాయపడ్డ నలుగురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.రాత్రి భారీగా కురిసిన వర్షం కారణంగా హరి నగర్‌లోని జైత్‌పూర్ ప్రాంతంలో గోడ కూలిపోవడంతో, పాత ఆలయం పక్కనే ఉన్న జగ్గీలలో నివసిస్తున్న వాళ్లు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జగ్గీలను ఖాళీ చేయించామని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ ఐశ్వర్య శర్మ తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యను ప్రారంభించాయి. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబినా (25), డాలీ (25), రుక్సానా (6) హసీనా (7) గా గుర్తించారు. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయి ఇద్దరు మృతి చెందిన ఘటన జరిగిన పది రోజుల తర్వాత ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీ ఇవాళ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వర్షాల కారణంగా దేశ రాజధానిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, శనివారం ఉదయం 8.30 గంటల వరకు సఫ్దర్‌జంగ్‌లోని ఢిల్లీ ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 78.7 మి.మీ., ప్రగతి మైదాన్‌లో 100 మి.మీ., లోధి రోడ్‌లో 80 మి.మీ., పూసాలో 69 మి.మీ., పాలంలో 31.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అటు, యమునా నది నీటి మట్టం కూడా ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లకు చేరుకుంది. ఓల్డ్ రైల్వే వంతెన దగ్గర ఉదయం 9 గంటలకు నీటి మట్టం 204.40 మీటర్లు ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# ఆ ఆస్తులు ప్రైవేటు హస్తాల్లో గోనె ప్రకాష్ రావు కీలక వ్యాఖ్యలు




**ఢిల్లీ, ఆగస్టు9:** తెలంగాణలో కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల కింద రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు తెలిపారు. గత ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య ఇతరులకు ఈ విషయం గురించి చెప్పానని.. వారు పట్టించు కోలేదని గుర్తుచేశారు. ఢిల్లీ వేదికగా శనివారం) మీడియాతో గోనె ప్రకాష్ రావు మాట్లాడారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కూడా ఈ విషయం గురించి చెప్పానని.. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్‌ను తాను కోరానని.. వారిని కలిసి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఏఐసీసీ పెద్దలకు కలిసి తన వద్ద ఉన్న వివరాలు అందిస్తానని స్పష్టం చేశారు గోనె ప్రకాష్ రావు.తెలంగాణలో ఆరు రాజ కుటుంబాల ఆస్తులు, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నాయని గోనె ప్రకాష్ రావు గుర్తుచేశారు. బ్రిటిష్ చట్టం కాబట్టి దీనిపై ఎవరు ఏమి చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. ల్యాండ్ క్రూజర్ కార్లు, ఇన్నోవా కార్లపై మాత్రమే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టి ఉందని వెల్లడించారు. రేపు ప్రతి మంత్రి హెలికాప్టర్‌లో తిరగాలని ప్లాన్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని తాను చూస్తున్నానని తెలిపారు గోనె ప్రకాష్ రావు.రెండు రోజుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలుస్తానని.. ఆ ఆస్తులను కాపాడాలని కోరుతానని గోనె ప్రకాష్ రావు చెప్పుకొచ్చారు. గతంలో ఈ విషయంపై జానారెడ్డి అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తయిన తర్వాత కేంద్రంలో కూడా కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల అంశాన్ని బీజేపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆ ఆదాయాన్ని సమకూర్చుకుంటే రెండు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజాహితం కోసం తన వంతుగా ఈ విషయంపై ప్రయత్నం చేస్తున్నానని గోనె ప్రకాష్ రావు పేర్కొన్నారు.

# పాకిస్తాన్ జెట్లను కూల్చేశాము ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ ప్రకటన

**జమ్మూకాశ్మీర్:** యిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఆపరేషన్ సింధూర్‌పై శనివారం కీలక ప్రకటన చేశారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము.రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు.కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.




# కదులుతున్న బస్సులో మంటలు తర్వాత ఏం జరిగిందంటే



**చండీగఢ్:** కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. ఇది చూసి ప్రయాణికులు భయాందోళన చెందారు. బస్సు కదులుతుండగా కొందరు మహిళలు కిందకు దూకారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పంజాబ్‌లోని హొషియార్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 6న సాయంత్రం ఆరు గంటల సమయంలో ఒక ప్రైవేట్ బస్సు కొందరు ప్రయాణికులతో ముకేరియన్ నుంచి తల్వారాకు వెళు తున్నది.కాగా, బస్సు ఇంజిన్ వైరింగ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో అందులో ఉన్న ప్రయాణికులు ఇది చూసి భయాందోళన చెందారు. కొందరు మహిళలు తమ ప్రాణాలు దక్కించుకునేందుకు కదులుతున్న బస్సు నుంచి కిందకు దూకారు.

# తెగిన తల, పలు చోట్ల శరీర భాగాలు మహిళ హత్యపై పోలీసులు దర్యాప్తు




**బెంగళూరు:** ఒక మహిళను దారుణంగా హత్య చేశారు. తలతోపాటు శరీర భాగాలను ముక్కలుగా నరికారు. వాటిని పలు ప్రాంతాల్లో పడేశారు. చేతి భాగాన్ని కుక్క లాక్కెళ్తుండగా స్థానికులు చూసి షాకయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పది ప్రాంతాల్లో పడేసిన శరీర భాగాలను సేకరించారు. కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో ఈ షాకింగ్ సంఘటన జరిగింది. ఆగస్ట్ 7న చింపుగనహళ్లిలోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో చెట్లపొదల నుంచి తెగిన చేతిని ఒక కుక్క రోడ్డుపైకి లాక్కొచ్చింది. ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉన్న మరో చేతిని కూడా స్థానికులు చూసి భయాందోళన చెందారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, లింగపుర రోడ్ వంతెన సమీపంలో పేగు భాగాలు, బెండోన్ నర్సరీ సమీపంలో కడుపు, ఇతర అంతర్గత అవయవాలు కనిపించాయి. జోనిగరహళ్లి సమీపంలో రక్తంతో తడిసిన బ్యాగ్‌తో పాటు ఒక కాలు, సిద్దరబెట్ట, నెగలాల్ మధ్య రోడ్డులో రెండు బ్యాగుల్లో మరిన్ని శరీర భాగాలు పడి ఉన్నాయి.మరోవైపు శుక్రవారం మధ్యాహ్నం సిద్దరబెట్ట సమీపంలో మహిళ తల భాగం బయటపడింది. కొరటగెరె, కోలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని పది ప్రాంతాల్లో పడేసిన మహిళ శరీర భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేతులపై పచ్చబొట్లు, ముఖ ఆనవాళ్ల ద్వారా హతురాలిని 42 ఏళ్ల లక్ష్మీదేవమ్మగా గుర్తించారు.కాగా, బెల్లావికి చెందిన ఆ మహిళ ఆగస్ట్ 3న తన కుమార్తెను చూడటానికి ఉర్దిగెరెకు వెళ్లింది. ఆ రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అదృశ్యంపై భర్త బసవరాజు ఆగస్ట్ 4న బెల్లావి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో లక్ష్మీదేవమ్మను హత్య చేసి మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు ప్రాంతాల్లో పడేయడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

# ఆర్జీకార్ వైద్యురాలి హత్యాచార ఘటనకు ఏడాది కోల్‌కతాలో ఆందోళన పోలీసుల లాఠీ ఛార్జిలో బాధితురాలి తల్లికి గాయాలు





**పశ్చిమ బెంగాల్:** రాష్ట్రం కోల్‌కతాలో ఆర్జీకార్ వైద్యురాలి హత్యాచార ఘటన జరిగి నేటికి ఏడాది. ఈ సందర్భంగా ఆందోళనకారులు శనివారం కోల్‌కతాలో నబన్నా అభియాన్ పేరుతో మార్చ్ నిర్వహించారు. బెంగాల్ సచివాలయం నబన్నా వరకూ ర్యాలీ తీశారు. అయితే, ఈ ర్యాలీ ఘర్షణకు దారి తీసింది. నిరసనకారులు బారికేడ్లను బద్దలు కొట్టి ఆంక్షల వలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది.ఈ ర్యాలీలో బాధితురాలి తల్లిదండ్రులు, బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సువేందుకు అధికారి సహా పలువురు బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. అయితే, పోలీసుల దాడిలో బాధితురాలి తల్లి కూడా గాయపడ్డారు. పోలీసులు లాఠీ ఛార్జి చేయడంతో బాధితురాలి తల్లిదండ్రులు గాయపడినట్లు సువేందు అధికారి తెలిపారు. మరోవైపు తనపై దాడి చేసి తన గాజులను విరిచారని బాధితురాలి తల్లి ఆరోపించింది. 'పోలీసుల నన్నుకొట్టారు. నా గాజులు విరిచారు. వారు మమ్మల్ని ఎందుకు ఆపుతున్నారు..? మాకు కావాల్సింది సచివాలయానికి వెళ్లి నా కుమార్తెకు న్యాయం చేయమని అడగడం మాత్రమే' అని ఆమె తెలిపారు.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది. ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి జీవితఖైదు విధించింది. అయితే, దోషికి ఉరిశిక్ష విధించాలంటూ బాధిత కుటుంబం డిమాండ్ చేస్తోంది.

# ఆపరేషన్ సిందూర్- రక్షణ రంగంలో భారత్ స్వావలంబనకు ఒక డిక్లరేషన్‌చీఫ్





**ఢిల్లీ, :** ఆపరేషన్ సిందూర్ రక్షణ రంగంలో భారత్ సాధించిన స్వావ లంబనకు ఒక డిక్లరేషన్ అని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఛైర్మన్ సమీర్ కామత్ అన్నారు. అంతేకాదు ఆపరేషన్ సిందూర్- భారత్ వ్యూహాత్మక దూరదృష్టి, స్వదేశీ సాంకేతిక బలాలను ప్రపంచానికి చాటి చెప్పిందని ఆయన అన్నారు.డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (డీఐఏటీ) 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన కామత్, "పశ్చిమ సరిహద్దుల వెంట అత్యంత సమన్వయంతో భారత్ ఈ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ మల్టీ- డైమెన్షనల్ ఆపరేషన్ భారత సైనికుల ధైర్యసాహసాలనే కాదు, వారికి అండగా నిలిచిన సాంకేతిక మద్దతు గురించి గురించి కూడా ప్రపంచానికి తెలియజేసింది" అని అన్నారు."ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక మిషన్ కాదు. అంతకంటే చాలా ఎక్కువ. ఇది రక్షణ రంగంలో భారత్ సాధించిన స్వావలంబన, వ్యూహాత్మక దూరదృష్టి, స్వదేశీ సాంకేతిక బలం ద్వారా భారతదేశం తన సరిహద్దులను ఉన్నతంగా నిలబెట్టగల సామర్థ్యాన్ని ప్రకటించడం. స్వదేశీ సాంకేతికత ద్వారా భారత్ తన సరిహద్దులను రక్షించుకునే సామర్థ్యం కలిగి ఉందని ప్రపంచానికి చాటి చెప్పడం."- సమీర్ కామత్, డీఆర్‌డీఓ ఛైర్మన్ ఆపరేషన్ సిందూర్?లో స్వదేశీ తయారీ సెన్సార్లు, మానవ రహిత ప్లాట్?ఫారమ్?లు, సురక్షిత కమ్యూనికేషన్?ల నుంచి ఏఐ బేస్డ్? సపోర్ట్ సిస్టమ్, ప్రిసిషన్ వెపన్స్ వరకు అన్నీ కీలక పాత్ర పోషించాయని డీఆర్?డీఓ చీఫ్ తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్?లో ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే ఆకాశ్ క్షిపణులు, ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే మధ్యస్థ-శ్రేణి క్షిపణులు, బ్రహ్మోస్ సూపర్? సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, డీ4 యాంటీ-డ్రోన్ వ్యవస్థ, ఏడబ్ల్యూఎన్‌సీ వైమానిక ముందస్తు హెచ్చరిక, నియంత్రణ వ్యవస్థ, ఆకాశ్‌టీర్ వ్యవస్థ పనిచేశాయి. ఇవన్నీ డీఆర్?డీఓ అభివృద్ధి చేసినవేనని కామత్ చెప్పారు. ఇందులో డీఐఏటీ వంటి సంస్థలు కూడా కీలకపాత్ర పోషించాయని వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుష పర్యాటకులే లక్ష్యంగా దాడి చేశారు. దీనితో 26 మంది పౌరులు మరణించారు. దీనికి ప్రతీకారంగానే భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్?, పీవోకేల్లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.ఆల్?టైమ్ గరిష్ఠ స్థాయికి రక్షణ రంగ ఉత్పత్తి2024-25లో భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తులు ఆల్? టైమ్ గరిష్ఠ స్థాయి రూ.1,50,590 కోట్లకు చేరుకుందని రక్షణ మంత్రి రాజ్?నాథ్? సింగ్ పేర్కొన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత రక్షణ రంగ ఉత్పత్తులు రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. ఈ గణాంకాలు గత ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ.1.27 లక్షలతో పోలిస్తే, ఇది దాదాపు 18 శాతం వృద్ధిని సూచిస్తున్నాయి. 2019-20లో కేవలం రూ.79,071 కోట్ల విలువైన రక్షణ రంగ ఉత్పత్తులు జరిగాయి. ఆనాటితో పోలిస్తే, నేడు దేశంలో 90 శాతం ఎక్కువగా డిఫెన్స్? ప్రొడక్షన్ జరుగుతోంది. ఈ గొప్ప మైలురాయిని సాధించడంలో డిఫెన్స్ ప్రొడక్షన్ డిపార్ట్?మెంట్, ప్రభుత్వ రక్షణ రంగ యూనిట్లు, ప్రైవేటు పరిశ్రమల సమిష్టి కృషి ఉంది" అని రాజ్?నాథ్ సింగ్ అన్నారు.

# ధర్మస్థలలో మరో కొత్త ప్రదేశంలో తవ్వకాలు- సుప్రీం కోర్టు సైతం కీలక నిర్ణయం




**కర్ణాటక:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కర్ణాటకలోని ధర్మస్థల ఖననాల కేసులో మరో కీలక పరిణామం జరిగింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) మరో కొత్త ప్రదేశ ంలో తవ్వకాలను చేపట్టింది. గుర్తు తెలియని ఫిర్యాదుదా రుడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఈ ప్రదేశంలో తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఆప్రాంతంలో సిట్?తో పాటు ఫోరెన్సిక్ నిపుణులు, సాంకేతిక సిబ్బంది కూడా ఉన్నారు. ఈ తవ్వకాలు కఠినమై భద్రత మధ్య నిర్వహించినట్లు అధికారులు చెప్పారు. అయితే ఆ స్థలం నుంచి కనుగొన్న వాటి గురించి ఇప్పటివరకు వెల్లడించలేదు. అన్ని ఆధారాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని అన్నారు. తదుపరి చర్యలు, ఫోరెన్సిక్ నివేదికలు చట్టపరమైన ప్రక్రియల ఆధారంగా ఉంటాయని తెలిపారు. అయితే, ఈ దర్యాప్తు ప్రజలు, రాజకీయ వర్గాల్లో విస్తృతమైన చర్చలకు దారి తీసిందని అధికారులు అన్నారు.సుప్రీం కోర్టు కీలక నిర్ణయంమరోవైపు ధర్మస్థలలో సామూహిక అంత్యక్రియల కేసును నివేదించకుండా మీడియాను నిరోధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆలయాన్ని నిర్వహిస్తున్న కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఘర్షణకు దారి తీసింది. నిరసనకారులు బారికేడ్లను బద్దలు కొట్టి ఆంక్షల వలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది.ఈ ర్యాలీలో బాధితురాలి తల్లిదండ్రులు, బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సువేందుకు అధికారి సహా పలువురు బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. అయితే, పోలీసుల దాడిలో బాధితురాలి తల్లి కూడా గాయపడ్డారు. పోలీసులు మీడియా కథనాలు వస్తున్నాయని ధర్మస్థల ఆలయ కార్యదర్శి వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు పేర్కొంది. పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను తొలగించాలని కోరుతూ ధర్మస్థల ఆలయ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్‌ను పునఃపరిశీలించాలని కర్ణాటకలోని ట్రయల్ కోర్టును ఆదేశించింది. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే గ్యాగ్ ఆర్డర్లు జారీ చేస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అన్ని విషయాలను ట్రయల్ కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్‌ను ఆదేశించింది.ఇదీ కేస ధర్మస్థలిలో 1998- 2014 మధ్య అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని ఓ విశ్రాంత ఉద్యోగి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ విషయం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైనవారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నట్లు పేర్కొనారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కావాలని అందులో పేర్కొన్నాడు. మరుసటి రోజు దీనిపై మంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. జులై 11న బెళ్తంగడి న్యాయస్థానం ముందు హాజరై వాంగ్మూలం కూడా ఇచ్చాడు. గతంలో పాతిపెట్టిన ఓ మృతదేహ అస్థిపంజర అవశేషాలు సహా సంబంధిత ఫొటోలను ఆధారాలుగా తీసుకొచ్చాడు. అయితే ఆ హత్యలకు కారణమైన వారి పేర్లను కూడా తెలిపినట్లు సమాచారం. అయితే కేసు విచారణ సరైన రీతీలో జరగడం లేదని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో సిట్?ను ఏర్పాటు చేయగా, ఫిర్యాదుదారుడు ఇచ్చిన సమాచారంతో తవ్వకాలు ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎముకలు కూడా లభించాయి

# జీరో గంజా కల్టివేషన్ లక్ష్యంగా అధికారులు పని చేయాలి: సీఎం చంద్రబాబు



**అల్లూరిజిల్లా, ఆగస్టు9 :** గిరిజనులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతం అంటే దేవుడు సృష్టించిన అద్భుతమని అభివర్ణించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామని... చెప్పినట్లే సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని వ్యాఖ్యానించారు. సంపద సృష్టించి పేదలకు పంచాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందినవారు సమాజానికి తిరిగి ఇవ్వాలని సూచించారు. స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు ఇచ్చేలా ఎన్టీఆర్ జీవో తెచ్చారని చెప్పుకొచ్చారు. ఈ జీవోను ఒకసారి వైసీపీ, మరోసారి కాంగ్రెస్ పార్టీలు నిలిపివేశాయని గుర్తుచేశారు. ఏపీలో ఐదేళ్ల జగన్ హయాంలో విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. పేదలను సర్వనాశనం చేయడానికే వైసీపీ పుట్టిందని ఆక్షేపించారు. తాను చెప్పినట్లే పెన్షన్లు పెంచి ఇచ్చానని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. గంజాయి సాగు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. డ్రోన్ల వినియోగం ద్వారా గంజాయి సాగును నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. గంజాయి సాగు వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకుంటే.. టూరిజం కూడా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. జీరో గంజా కల్టివేషన్, జీరో క్రైమ్ దిశగా పోలీసులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. ఏజెన్సీ ప్రాంతంలో సెరీకల్చర్ సాగును 10 వేల ఎకరాల్లో చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. సెరీకల్చర్ ద్వారా వచ్చిన పట్టుదారాలతో నేసిన వస్త్రాలను సీఎం పరిశీలించారు. నిఫ్ట్ వంటి సంస్థలతో కలిసి పని చేయడం ద్వారా ఏజెన్సీలో నేసిన వస్త్రాలకు మంచి డిమాండ్ వచ్చేలా చేయొచ్చని సూచించారు. అధికారులు వివరించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ ఏజెన్సీలో నేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం మంచి భాగస్వాములను అన్వేషించాలని ఆదేశించారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్‌ని సందర్శించి కాఫీ తాగారు. కుకీస్, మిల్లెట్ బిస్కట్లు, స్థానికంగా లభించే ముడిసరుకులనే ఉపయోగించి చాక్లెట్ల తయారీ మీద దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. శనివారం అల్లూరి జిల్లాలోని లగిశపల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. లగిశపల్లిలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో హోం స్టే ప్రాజెక్టులు ఎలా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీసీసీ నూతన ఉత్పత్తులు పరిశీలించి వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఏజెన్సీలో డ్రగ్స్, గంజాయి నివారణ చర్యలపై ఆరా తీశారు. ఈగల్ బృందం పనితీరును సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ తోటల పెంపకంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు మరింత ప్రోత్సహం ఇవ్వాలని సూచించారు. ఈ-కామర్స్ వేదికల మీద ఆర్గానిక్ ఉత్పత్తులు, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సీఎం ఆదేశించారు. అలాగే వంజంగిలోని వనదేవత మోదకొండమ్మను దర్శించుకున్నారు. వంజంగి సమీపంలోని కాఫీ ప్లాంటేషన్‌లోని తోటలను సీఎం పరిశీలించారు. ఏజెన్సీలో నేసిన ఓ చీరను సీఎం చంద్రబాబు కొనుగోలు చేశారు. ప్రకృతిని ఎంజాయ్ చేసేలా ఆరోగ్యకరమైన వాతావరణంలో హోం స్టే ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఉత్పత్తుల విక్రయాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కలిగేలా చూడాలని సూచించారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించి మరింత మార్కెటింగ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఇందుకోసం ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం కల్పించేలా ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు. దిశానిర్దేశం చేశారు.

# సింహాచలం లక్ష్మీనరసింహ స్వామి ఆభరణాల తనిఖీ





**విశాఖ:** సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాలను ఫైవ్‌మాన్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తున్నారు. గత ఏడాది కడప ప్రాంతానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్న భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని ఆభరణాలు మాయమయ్యాయని, వాటి నిజాలు నిగ్గు తేల్చాలని దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లం రాజు ఈ ఏడాది జనవరి 17, 18 తేదీల్లో రికార్డులను పరిశీలించా రు. ఆలయం, పద్మనిధి, ట్రెజరీలో ఆభరణాలను తూనికలు వేసి రికార్డులను సిద్ధం చేశారు. కానీ ఆభరణ ప్రదర్శనశాలలోని వస్తువులు తనిఖీ చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రక్రియను పూర్తిచేయాలని విజయనగరం మాన్సాస్, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాద్ చైర్మన్‌గా ఫైవ్‌మాన్ కమిటీని నియమించారు. ఈ మేరకు ఫైవ్‌మాన్ కమిటీ శనివారం ఆభరణాలు తనిఖీలు చేపట్టారు.

# మరో రికార్డు సృష్టించిన చంద్రబాబు సర్కార్

ANDHRA PRADESH GOVERNMENT

**అమరావతి, ఆగస్టు9:** సత్వర న్యాయం, పటిష్టమైన పోలీసింగ్‌లో దేశంలోనే రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచింది. ప్రజలకు న్యాయ సహాయం అందించటంలో, శాంతిభద్రతల్లో ఏపీ టాప్‌లో ఉందని ఇండియా జస్టిస్ రిపోర్టు 2025 వెల్లడించింది. జగన్ హయాంలో రాజకీయ ప్రతీకారాలు, ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగంతో ర్యాంకింగ్‌లో దిగువకు పడిపోయింది ఆంధ్రప్రదేశ్. 2019 నుంచి 2024 వరకు ఈ అంశాల్లో పడిపోయింది ఏపీ ర్యాంకింగ్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీలో చట్టబద్ధ పాలన తిరిగి వచ్చినట్లుగా వెల్లడించింది ఇండియా జస్టిస్ రిపోర్టు. పోలీసింగ్‌తో పాటు న్యాయ సహకారాన్ని అందించటంలో ఏపీ పనితీరు మెరుగైనట్లుగా స్పష్టం చేసింది ఇండియా జస్టిస్ రిపోర్టు 2025. ఏపీలో శాంతిభద్రతలు, పోలీసింగ్, న్యాయవ్యవస్థ పనితీరు, సామాజిక, చట్టపరమైన పాలన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీకి ఈ ర్యాంకింగ్ కేటాయించింది. ఇండియా జస్టిస్ రిపోర్టులో 6.78 స్కోర్‌తో మొదటిస్థానంలో కర్ణాటక నిలిచింది. 6.32 స్కోర్‌తో రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. తర్వాత స్థానాల్లో తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల సరైన నిర్వహణను కఠినంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రశంసలు అందుకుంటుంది

# తిరంగాయాత్రలు, మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు: పీవీఎన్ మాధవ్



**విజయవాడ, ఆగస్టు9 :** నుంచి ఏపీవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. (శనివారం) మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలతో పీవీఎన్ మాధవ్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రేపటి నుంచి 14వ తేదీ వరకు తిరంగాయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరంగాయాత్రలు నిర్వహిస్తూ స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల వద్దకు వెళ్లి అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని దిశానిర్దేశం చేశారు పీవీఎన్ మాధవ్ .వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, అంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన రోజును.. ఒక కాళరాత్రిగా జాతీయ వాదులం అందరం భావిస్తామని చెప్పుకొచ్చారు. అందువల్ల ఆ రోజు జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈనెల(ఆగస్టు) 14వ తేదీ సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలను చేత బూని మౌన ర్యాలీలు నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను బీజేపీ శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలసి పతాక ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో ఆగస్టు15వేడుకలునిర్వహించాలనిపీవీఎన్ మాధవ్ సూచించారు.

# దేశంలో దొంగ ఓట్లు వేస్తున్నారు : సీపీఐ రామకృష్ణ



**కర్నూలు:** కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ రామకృష్ణ మరోసారి విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులోని బీజేపీ పార్టీకి చెందిన ఓ నేత అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు వేసుకున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అమ్ముడుపోయిందని విమర్శించారు. ఈనెల 23,24,25 తేదీల్లో ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్న ఓట్లు ఉంచి మిగతా ఓట్లు తొలగిస్తున్నారని రామకృష్ణ ఆగ్రహం వ్యక్త చేశారు. దొంగ ఓట్లపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వివరాలు ఇస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల కమీషన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నాయకులతో ఎన్నికల కమిషన్ అధికారులు లాలూచీ పడ్డారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఒక్కరిదే ఈ సమస్య కాదని ప్రతి ఒక్కరూ.. దొంగ ఓట్లపై స్పందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దొంగ ఓట్ల వ్యవహారంలో మోదీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని రామకృష్ణా వెల్లడించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని స్పష్టం చేశారు. కానీ బీజేపీ కొత్త రాజ్యాంగం రాసుకుంటామని అంటోందని పేర్కొన్నారు. దేశంలోనే సీనియర్ నేత అని చెప్పుకునే సీఎం చంద్రబాబు నాయుడు దొంగ ఓట్లపై ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. మోదీని చూసి రాష్ట్రంలో ఉన్న పార్టీలు భయపడుతున్నాయని ధ్వజమెత్తారు.

# బెదిరింపుల కేసులో వివేకా హత్య కేసు నిందితులకు నోటీసులు



**అమరావతి,:** బెదిరింపుల కేసులో పలువురు వైఎస్సార్ సీపీ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పులివెందుల మండలం తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథ రెడ్డి వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీ మారినందుకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎంపీ పీఏ రాఘవ రెడ్డిలతో పాటు అదే గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిలు తనను తీవ్రస్థాయిలో బెదిరించారంటూ విశ్వనాథరెడ్డి పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఫోన్ కాల్ డేటా ఆధారాలను వారికి అందజేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 41ఏ కింద నిందితులందరికీ పులివెందుల పోలీసులు నోటీసులు ఇచ్చారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కరరెడ్డి, శివశంకరరెడ్డి కండిషన్ బెయిల్ దృష్ట్యా హైదరాబాద్ నగరంలో ఉన్నారు. దీంతో పులివెందుల పోలీసులు హైదరాబాద్ వెళ్లి వారికి నోటీసులు అందించారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

# ముక్కలైన డివిజన్ ఒక్కటి కానుందా




**నూజివీడు, ఆగస్టు 09:** ఉమ్మడి కృష్ణా జిల్లాలో నూజివీడు ఉన్నప్పుడు కృష్ణా జిల్లాలోని 14 మండలాలతో అతిపెద్ద డివిజన్‌గా నూజివీడు ఉండేది. మరోవైపు ఉమ్మడి కృష్ణా జిల్లాలో దాదాపు మధ్యస్తంగా ఉండడంతో డివిజనకు అత్యధిక ప్రాధాన్యం లభించేది. మూడు ముక్కలైన నూజివీడు డివిజన్..జిల్లాల విభజనతో 14 మండలాలతో ఉన్న నూజివీడు డివిజన్ దాదాపు మూడుముక్కలు అయింది. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో పూర్వపు నూజివీడు డివిజన్‌లోని మండలాలు కలిశాయి. పూర్వపు డివిజన్‌లో నూజివీడు నియోజకవర్గంలో గల నాలుగు మండలాలు ఏలూరు జిల్లా కేంద్రంగా ఉన్న నూజివీడు డివిజన్‌లో ఉండగా, మిగిలిన పది మండలాల్లోని కొన్నింటిని ఎన్టీఆర్ జిల్లా పరిధిలో తిరువూరు డివిజన్‌ను ఏర్పాటు చేయగా, మరికొన్నింటిని గుడివాడ డివిజన్‌లో విలీనం చేశారు.

నాలుగు మండలాలతో కుదేలు గత ప్రభుత్వం నిర్ణయం వల్ల 14 మండలాల నూజివీడు డివిజన్ నాలుగు మండలాలకు కుదించబడింది. దీంతో సేల్స్ ట్యాక్స్ కార్యాలయం, ఉద్యానవన పంటలకు కేంద్రంగా ఉన్న నూజివీడు నుంచి ఉద్యానవన సహాయ సంచాలకుల కార్యాలయం, పౌర సంబంధాల శాఖ కార్యాలయాలు ఏలూరుకు తరలాయి. ఈ పరిస్థితుల్లో నూజివీడు డీఎస్పీ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలు సైతం నిబంధనల ప్రకారం తరలిపోయే ప్రమాదం పొంచి ఉండడంతో నాటి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అప్పటి సీఎం జగన్‌ను కలిసి విన్నవించడంతో నాడు పశ్చిమగోదావరి జిల్లాలోని చింతలపూడి, లింగపాలెం మండలాలను నూజివీడు డివిజన్‌కు కలపడంతో పాటు పెదపాడు, పెదవేగి మండలాలను నూజివీడు పోలీస్ డివిజన్‌లో కలిపారు. ఆయా మండల వాసులకు నూజివీడులో కలవడం ఇబ్బందికరంగా మారింది. నూజివీడు రెవెన్యూ డివిజన్ 6 మండలాలైంది. నూజివీడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్నప్పుడు డివిజన్ మెట్ట ప్రాంతం కావడంతో జిల్లాలో ప్రాధాన్యం ఉండేది. నూజివీడు ఏలూరు జిల్లాలో కలపడం వల్ల ఆ జిల్లాలో ఒక మారుమూల ప్రాంతంగా ఉండడం, అప్పటికే ఆ జిల్లాలో మెట్ట ప్రాంతంగా ఉన్న జంగారెడ్డిగూడెంకు ఉన్న ప్రాధాన్యం నూజివీడుకు లేదనే చెప్పాలి. సీఆర్డీఏపై కక్షతోనే. జగన్ ప్రభుత్వం సీఆర్డీఏ పరిధిలో చుట్టూ ఉన్న డివిజన్లను, జిల్లాలు మార్చి సీఆర్డీఏని దెబ్బతీసే భాగంలోనే నూజివీడును ఏలూరు జిల్లాలో కలిపారనేది నగ్నసత్యం. ఇప్పుడు నూజివీడు నియోజకవర్గం సీఆర్డీఏలో ఉంది. అవుటర్ రింగ్ రోడ్డు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి మండలం నుంచి వెళుతోంది. అవుటర్ రింగ్ రోడ్డు పూర్తయితే నియోజకవర్గం అభివృద్ధికి బాటలు పడినట్లే. రెండు సార్లు బాబు హామీ..చంద్రబాబు ప్రతిపక్షనేతగా నూజివీడు రెండుసార్లు వచ్చారు. వచ్చిన ప్రతిసారి నియోజకవర్గ ప్రజలు తమ చేశారు. ఎన్నికల హామీగా ఆయన ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు చంద్రబాబు సభాముఖంగా విజయవాడ జిల్లా కేంద్రంగా ఉన్న జిల్లాలో నూజివీడును చేర్చుతానని హామీ ఇచ్చారు. సీఎం అయిన తర్వాత ఆగిరిపల్లి పీ-4 కార్యక్రమంలో పాల్గొనడానికి ం గుర్తు ఉందంటూ ఆయన పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలు, డివిజన్ కేంద్రాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయడం, ఎంతవరకు వచ్చిందని బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అడగడం, నెల రోజులలో దీనిపై నివేదిక ఇవ్వాలని డిసెంబరు నాటికి సమస్యకు పరిష్కారమయ్యేలా చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేయడంతో నూజివీడు నియోజకవర్గంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# నువ్వా నేనా పులివెందులలో వేడెక్కిన వాతావరణం



**కడప :** సార్వత్రిక ఎన్నికల తర్వాత జిల్లాలో జరుగుతున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి. రెండు చోట్ల, టీడీపీ, వైసీపీ నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయి. ఈ రెండు సిట్టింగ్ స్థానాలు గతంలో వైసీపీవే. అయితే అప్పట్లో జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో మనం చూసిందే. ఈ నెల 12న పోలింగ్ జరగనుంది. ఓటింగ్ దగ్గర పడుతుండటంతో ఈ ఎన్నికలు కాక రేపుతున్నాయి. పులివెందుల ఉప ఎన్నిక మాజీ సీఎం జగన్‌కు జీవన్మరణ సమస్యగా మారింది.


ప్రజావీక్షణం దినపత్రిక

# : రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, ఆగస్టు 09 :** రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల రిజర్వాయర్ డీ49 నుండి నకిరేకల్, కేతేపల్లి మండలాల్లోని చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్ మండలాల్లోని వ్యవసాయరంగానికి నీరందించేందుకు రిజర్వాయర్ నుండి 200 క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగా లిఫ్ట్ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు చెప్పారు.రైతులు అధికారులకు సహకరించి సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనంతరం ఈదులూరులో కంఠమహేశ్వరస్వామి పండుగలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, నీటిపారుదల ఇరిగేషన్ డీఈ భూషణాచారి, ఏఈలు పాండు, చందన, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ సైదులు, చౌగోని సాయిలు, అయితగోని నారాయణ, గాదగోని కొండయ్య, ఎడ్ల పెదరాములు. నంద్యాల వెంకట్ రెడ్డి, చౌగోని రవి, మర్రి రాజు, ముక్కాముల శేఖర్ పాల్గొన్నారు.

# రాథోడ్ బాబూలాల్ కుటుంబానికి పరామర్శ



**నార్నూర్, ఆగస్టు 09 :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రాథోడ్ బాబూలాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం తెర్వీ (పెద్దకర్మ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ హాజరై బాబూలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఉపాధ్యాయుడిగా బాబూలాల్ అందించిన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, డి.ఎస్.పి చౌహాన్ రఘునాథ్, మాజీ ఎంపీటీసీ జాదవ్ రేణుక భాయి, మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు, రాథోడ్ రాజు నాయక్, బానోత్ గజానంద్ నాయక్, ఎంఈఓ ఆడే ప్రకాశ్, సేవాలాల్ ధర్మ ప్రచారక్ ప్రేమ్ మహారాజ్, మాజీ జడ్పిటిసి రూపవతి జ్ఞానోబా పుష్కర్, నివాస్ మహారాజ్, గులాబ్ మహారాజ్, శివాజీ పటేల్ పాల్గొన్నారు.

# మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండుగ రాఖీ : మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**రాయపోల్, ఆగస్టు 09 :** రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో పర్యటించగా పలువురు ఆడపడుచులు ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.. సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని అన్నారు సోదరుడు, సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని అన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తుకు వస్తుందన్నారు. బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు.అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పండుగ ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకుంటారని గుర్తు చేశారు. రాఖీ పండుగ వేడుకలు సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. అన్న అంటే అమ్మలో సగం.. నాన్నలో సగం అని చెబుతూ చెల్లి తన అన్న ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరుకుంటూ రాఖీ కడుతుందని ఆయన పేర్కొన్నారుఅనంతరం మండల కేంద్రంలో జీఎల్ఆర్ గార్డెన్‌లోజరిగిన సీనియర్ జర్నలిస్టు నాగ వెంకట్ రెడ్డి తమ్ముడి కుమార్తె పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, మాజీ ఉప సర్పంచ్ సత్తవ్వ, స్వామి, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన జేబీఎస్ బస్సులు మాత్రం జీరో



**హైదరాబాద్ :** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్సులు మాత్రం జీరో. ప్రయాణికులకు సరిపడ బస్సులు లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక బస్సు వస్తే దాంట్లో సీట్ల కోసం ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. చంటి పిల్లలను కిటికీల్లో నుంచి లోపలికి తోసేసి.. సీట్లల్లో కర్చీఫ్ వేస్తున్నారు.రాఖీ పండుగ, ఆదివారం రావడంతో.. చాలా మంది తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు ప్రయాణికులు భారీగా చేరుకుంటున్నారు. దీంతో జూబ్లీ బస్ స్టేషన్ జనంతో కిక్కిరిసి పోయింది. చంటి పిల్లలను ఎత్తుకొని బస్సుల కోసం ప్లాట్ ఫామ్‌పై గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు గంటలకు ఒక బస్సు రావడంతో ఆ బస్సు ఎక్కడానికి పోటీ పడుతున్నారు. చంటి పిల్లలను చిన్నారులను కిటికీలో నుండి బస్సు లోపలికి పంపిస్తున్నారు. డ్రైవర్ సీట్ పక్కన ఉండే ఇంజిన్‌పై కూర్చొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వచ్చింది అని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాలకు వెళ్లేందుకు గంటల తరబడి జనం నిరీక్షిస్తున్నారు.

# ట్రాఫిక్ చక్రబంధంలో హైదరాబాద్‌లోని రహదారులు ప్రయాణికులకు నరకయాతన



**హైదరాబాద్ :** హైదరాబాద్‌తో పాటు జిల్లాలకు వెళ్లే రహదారులన్నీ ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుక్కున్నాయి. నగరంతో పాటు నాలుగు వైపులా వేలాది వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఒక్క వాహనం ముందుకు కదిలేందుకు గంటల సమయం పడుతోంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాలకు వెళ్లే రోడ్లలో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. వేలాది వాహనాలతో హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో రహదారులు కిక్కిరిసిపోయాయి. అనేక రహదారుల్లో కిలోమీటర్ కదిలేందుకు గంటకు పైగా సమయం పడుతోంది. హైదరాబాద్ %-% విజయవాడ రహదారిపై నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. రాఖీ పండుగ, వారాంతం కారణంగా పెద్ద సంఖ్యలో ఊళ్లకు నగరవాసులు వెళు న్నారు. హయత్‌నగర్ వైపు నెమ్మదిగా కదులుతున్న వాహనాలు.. ఉప్పల్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ వద్ద నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ మెల్లగా కదులుతోంది. హయత్‌నగర్ బస్టాండ్ వద్ద రోడ్డు చిన్నగా ఉంది. దీంతో వాహనాలు హయత్‌నగర్ బస్టాండ్ వద్ద నెమ్మదిగా వాహనాలు కదులుతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రాఖీ పండుగ, వారాంతం కారణంగా ట్రాఫిక్ ఒక్కసారిగా పెరిగిందన్నారు. పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా పెరిగాయి. బస్సులు బస్టాండ్‌లోని వెళ్తూ వస్తున్న క్రమంలో కొంత ట్రాఫిక్ జామ్ ఏర్పడిందన్నారు. పరిస్థితి సాధారణ స్థితికి రావడానికి కొంచెం సమయం పడుతుందన్నారు. నిత్యం విధుల్లో ఉంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్‌కు గంటన్నర సమయం. ఉప్పల్ నుంచి వరంగల్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉప్పల్, అన్నోజిగూడ నుంచి ఘట్‌కేసర్ వరకు వేలాది వాహనాలు నిలిచిపోయాయి. అన్నోజిగూడ నుంచి ఘట్‌కేసర్ వెళ్లేందుకు 50 నిమిషాల సమయం పడుతుంది. సిద్దిపేట, కరీంనగర్ దారుల్లో కూడా భారీగా ట్రాఫిక్‌జామ్ సికింద్రాబాద్ బొల్లారం చెక్‌పోస్టు వద్ద కూడా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అల్వాల్ నుంచి బొల్లారం చెక్‌పోస్టు వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్ నగరమంతా ట్రాఫికే. హైదరాబాద్ నగరంలో కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, మూసాపేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట్ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేపీహెచ్‌బీ నుంచి వివిధ జిల్లాలకు, ఏపీలోని పలు ప్రాంతాలకు బస్సులు వెళ్తున్నాయి. లక్డీకాపూల్ వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. షాద్‌నగర్ నుంచి తిమ్మాపూర్, పాలమాకుల వైపు కూడా వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి

# వారు ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:** విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు.మన మూలాలు కాపాడుకోవాలి..ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు. హక్కులను తెలియజేయండి..దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సీతక్క చెప్పారు. రాజ్యాంగం లేకపోతే మనకు రాజ్యాంగ ఫలాలు అందవని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు అటవీ ప్రాంతాల్లో నీళ్లు, నిధులు అడవులను ఆక్రమిస్తున్నాయని మండిపడ్డారు. ఆ విష యాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులు తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి హక్కులను తెలియజేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలదే అని ఆమె సూచించారు.ఆదివాసీ చరిత్రను రికార్డు చేయం డి..తాను ఈ స్థాయిలోకి రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఎన్ని సమస్యలున్నా తాను విద్యను ఆపలేదని గుర్తు చేశారు. అందుకే విద్యా రంగంలో ఆదివాసీలు రాణించాలని హితవు పలికారు. ఎదిగి వచ్చిన ఆదివాసీ బిడ్డలు తోటి సమాజం కోసం కొంత సమ యాన్ని వెచ్చించాలన్నారు. మీతో కలిసి నడవడానికి సిద్ధంగానే ఉంటామని పేర్కొన్నారు. ఆదివాసీ చరిత్రను తవ్వండి, పురాతన ఆనవాలను గుర్తించండి, మన చరిత్ర రికార్డ్ చేయండని ఉద్ఘా టించారు. అప్పుడే మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు బలంగా తెలియజేయగలమని చెప్పుకొచ్చింది. ప్రకృతి మీద ఆధారపడి ఎదిగే జాతి మనది. ఈ ప్రత్యేకతను మనం కాపాడుకోవాలని అని తెలిపారు. మన జాతులు అంతరించి పోకుండా కాపా డుకోవాల్సిన బాధ్యత మనదే అని మంత్రి సీతక్క స్పష్టం చేసింది.

# మహిళలను వేధించే పోకిరీల బెండు తీస్తున్న షీ టీమ్స్ వారంలోనే ఇంత మంది అరెస్టా



**హైదరాబాద్:** నగరంలో రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న వేధింపుల నేపథ్యంలో మహిళల భద్రతపై హైదరాబాద్ షీటీమ్స్ ఫోకస్ పెట్టారు. ఎక్కడికక్కడ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే పోకిరీలను పట్టుకొని బెండుతీస్తున్నారు. ఇందులో భాగంగానే ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశారు.ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు.జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిర్భయంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రాజ్యాంగం మార్చాడానికి బీజేపీ కుట్ర.. మహేష్ గౌడ్ ఫైర్




**హైదరాబాద్, ఆగస్టు9:** రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. (శనివారం) గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్య కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# స్పెషల్ బస్సుల్లో మాత్రమే అదనపు చార్జీలు టీజీఎస్ ఆర్టీసీ




**హైదరాబాద్:** రాఖీపౌర్ణమికి స్పెషల్ బాదుడుపై టీజీఎస్ ఆర్టీసీ వివరణ ఇచ్చింది. నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచినట్లు తెలిపింది. ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సుల్లో చార్జీలు పెంచినట్లు వెల్లడించింది. ఆ తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు లేకున్నా బస్సులను వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని ఓ ప్రకటనలో వెల్లడించింది.' సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతికైనా రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11వ తేదీ వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది.

# ఈ తరహా ఆండ్రాయిడ్ యాప్స్ తో జాగ్రత్త..

## ఫోన్ స్లో అవుతుంది, వ్యక్తిగత డేటాకూ ప్రమాదమే!

ఏదో ఒక కొత్త తరహా యాప్ వస్తుంటుంది. మనం ఇన్ స్టాల్ చేస్తూ వెళుతుంటాం. దీనివల్ల చాలా సమస్యలు ఎదురవుతాయి. ఫోన్ పనితీరు దెబ్బతినడంతోపాటు మన వ్యక్తిగత అంశాలూ ప్రమాదంలో పడతాయి. మన బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వంటివీ పరుల పాలయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల కొన్ని రకాల యాప్ లకు దూరంగా ఉండడమే ఉత్తమం. గూగుల్ ప్లేస్టోర్ లో రోజూ కొన్ని వేల సంఖ్యలో కొత్త యాప్ లు పుట్టుకొస్తున్నాయి. అందువల్ల అన్నింటినీ గూగుల్ సంస్థ ట్రాక్ చేయలేదు. ఒక వేళ వినియోగించాల్సి వచ్చినా.. కాస్త పేరున్న, రక్షణపరంగా ఉత్తమమైనవిగా రేటింగ్ ఉన్న వాటిని ఇన్ స్టాల్ చేసుకోవడం బెటర్. మరి ఎలాంటి యాప్ లతో ప్రమాదం, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలో చూద్దాం... వాతావరణ (వెదర్) వివరాల యాప్స్ తో ప్రమాదం ఉష్ణోగ్రతలు, వర్షం పడే అవకాశాలు, గాలిలో తేమ వంటి వివరాలు కచ్చితంగా అందిస్తామంటూ చాలా రకాల యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొన్ని ప్రఖ్యాత యాప్ లు మినహా మిగతావన్నీ ఫోన్ పనితీరును దెబ్బతీసేవేనని, వాటితో భద్రతకూ ముప్పు ఉంటుందని టెక్నాలజీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల యాప్స్ లో అంతర్గతంగా ట్రోజాన్లు అనే వైరస్ లు ఉంటున్నాయి. మనం యాప్ ను ఇన్ స్టాల్ చేసేటప్పుడే లోకేషన్, మెస్సెజెస్, కాల్ లాగ్ డేటా వంటి చాలా రకాల పర్మిషన్లు అడుగుతుంటాయి. మనం పర్మిషన్ ఇచ్చేయడం తో అవి డేటాను సేకరిస్తూ, హ్యాకర్లకు చేరవేస్తుంటాయి. అందువల్ల మనకు అంతగా వాతావరణ వివరాలు తెలుసుకోవాలనుకుంటే నేరుగా ఫోన్ లోని ఏదైనా ఇంటర్నెట్ బ్రౌజర్ లో సులువుగా తెలుసుకునే అవకాశం ఉంది. సోషల్ మీడియా యాప్స్ తో ఫోన్ స్లో ఇప్పుడంతా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ట్వీటర్ వంటి ఎన్నో సోషల్ మీడియా అకౌంట్లను వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఫోన్లో వాటన్నింటి యాప్స్ ను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. అయితే ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ తో భద్రతా పరమైన ప్రమాదం పెద్దగా లేకపోయినా వాటి వల్ల ఇతర సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఫేస్ బుక్ వంటి యాప్స్ చాలా ఎక్కువ మెమరీని వినియోగించుకుంటూ, ఎక్కువ మొత్తంలో బ్యాటరీని వినియోగించుకుంటూ ఉంటాయి. సోషల్ మీడియా యాప్స్ నిరంతరం బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూ.. ఇంటర్నెట్ కు కనెక్ట్ అవుతూ.. డేటా సింక్రనైజేషన్ కు ప్రయత్నిస్తాయి. దీనివల్ల ఫోన్ బాగా స్లో అవుతుంది. తక్కువ ప్రాసెసర్, ర్యామ్ సామర్థ్యమున్న ఫోన్లు అయితే వీటి వల్ల తరచూ ల్యాగ్ అవుతూ ఉంటాయి కూడా.మన వినియోగించేవి మినహా అవసరం లేని సోషల్ మీడియా యాప్స్ ను వెంటనే ఫోన్ లోంచి తొలగించడం చాలా బెటర్.ముఖ్యంగా ఫేస్ బుక్ యాప్ చాలా ఎక్కువగా డేటాను కూడా వినియోగించుకుంటుంది. దాని బదులుగా నేరుగా క్రోమ్ వంటి ఇంటర్నెట్ బ్రౌజర్ ను ఇన్ స్టాల్ చేసుకుని దానిలో ఫేస్ బుక్ ను వినియోగించడం బెటర్. దీనివల్ల డేటా తక్కువగా వినియోగం అవడంతోపాటు ఫోన్ కూడా చాలా వేగంగా పనిచేస్తుంది.ఫోన్ ఆప్టిమైజర్ యాప్ లు దండగస్మార్ట్ ఫోన్ లో



జంక్ ఫైల్స్ ను, అనవసరపు డేటాను, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను తొలగించి.. ఫోన్ లో మెమరీని ఫ్రీ చేస్తామని, వేగంగా పనిచేసేలా చేస్తామని పేర్కొంటూ ఎన్నో రకాల యాప్ లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాస్తవంగా చెప్పాలంటే అలాంటి యాప్ ల వల్ల ఎలాంటి ఉపయోగ మూ లేదు. పైగా ఫోన్ స్లో అవడంతో పాటు మన వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఎక్కువ. అంతేగాకుండా వాటి వల్ల అనవసరపు యాడ్స్ ను భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా ఆండ్రాయిడ్ ఫోన్లలో కస్టమ్ ఆపరేటింగ్ సిస్టం వస్తోంది. అంటే ఫోన్ తయారీదారులే ఫోన్ కు తగినట్లుగా ఆ ఫోన్ మెరుగ్గా పని చేసేలా ఆండ్రాయిడ్ లో మార్పులు చేసి అందజేస్తు న్నారు. అలాంటివాటిలోనే ఇన్ బిల్ట్ గా డేటా క్లీనింగ్, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను క్లోజ్ చేయడం వంటి ఆప్షన్లు ఉంటున్నాయి. గూగుల్ ప్లే స్టోర్ లో అత్యధిక రేటింగ్ ఉన్న క్లీన్ మాస్టర్, డీయూ బ్యాటరీ డాక్టర్ సహా అన్ని రకాల ఆప్టిమైజర్ యాప్ లు కూడా ఫోన్ పనితీరు మందగించేలా చేస్తాయని ఇప్పటికే టెక్నాలజీ నిపుణులు నిర్ధారించారు. ఆప్టిమైజర్ యాప్ లు వినియోగించడానికి బదులుగా.. కొద్ది రోజులకోసారి ఫోన్ లోని డేటాను బ్యాకప్ తీసుకుని, ఫోన్ ను ఫ్యాక్టరీ రీసెట్ చేయడం మేలు. దానివల్ల ఫోన్ చాలా వేగంగా పనిచేస్తుంది.స్మార్ట్ ఫోన్ లో ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లతో సమస్యలు మనం స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసినప్పుడు ఇన్ బిల్ట్ గా ఇంటర్నెట్ బ్రౌజర్లు వస్తుంటాయి. అవి చాలా వరకు పాపులర్ కాకపోవడంతోపాటు చాలా స్లోగా పనిచేస్తుంటాయి. ఫోన్ లో ఏదైనా ఇంటర్నెట్ లింక్ ను క్లిక్ చేయగానే దాదాపుగా ఇన్ బిల్ట్ గా వచ్చిన బ్రౌజర్ లో ఓపెన్ అయ్యేలా సెట్టింగ్ ఉంటుంది. అయితే ఏ బ్రౌజర్ తో ఓపెన్ చేయాలనే ఆప్షన్ కూడా వస్తుంటుంది. అందువల్ల సెట్టింగ్స్ లో డీఫాల్ట్ ఇంటర్నెట్ బ్రౌజర్ ను మార్చుకుంటే బెటర్.ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లు పాత వెర్షన్లకు సంబంధించినవి అయి ఉంటాయి. వాటిల్లో సెక్యూరిటీ లోపాలు ఉండే అవకాశాలు ఎక్కువ. అందువల్ల మన డేటా హ్యాకర్లు, మాల్ వేర్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది.పేరులేని సంస్థల యాంటీ వైరస్ లతో ప్రమాదం మన స్మార్ట్ ఫోన్ ను వైరస్ లు, ట్రోజాన్లు, మాల్ వేర్ల నుంచి రక్షించుకునేందుకు యాంటీ వైరస్ యాప్ లను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. గూగుల్ ప్లే స్టోర్ లో కొన్ని వందల రకాల యాంటీ వైరస్ యాప్ లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా వరకు ఊరూ పేరులేని సంస్థలకు చెందిన యాప్ లే.ఆకర్షణీయమైన లోగోలు, పేర్లతో ఉండే ఈ యాంటీ వైరస్ యాప్ లతో ప్రమాదం చాలా ఎక్కువ. అలాంటి వాటిల్లో ట్రోజాన్లు ఉంటాయి. అవి మన ఫోన్ లోని సమాచారాన్ని, వ్యక్తిగత డేటాను తస్కరిస్తాయి. కొందరు హ్యాకర్లు ఆకర్షణీయమైన పేర్లతో, లోగోలతో యాంటీ వైరస్ సాఫ్ట్ వేర్లను తయారు చేసి గూగుల్ ప్లేస్టోర్ లో పెడుతున్నారు. వాటిని డౌన్లోడ్ చేసుకున్నారో అంతే సంగతి.కాస్పర్ స్కీ, అవైరా, ఏవీజీ, అవాస్ట్, మెకఫీ వంటి ఏదైనా ప్రముఖ సంస్థకు చెందిన యాంటీ వైరస్ ను మాత్రమే వినియోగించడం బెటర్. ఇటీవల గూగుల్ సంస్థ ప్లేప్రొటెక్ట్ పేరుతో యాంటీ వైరస్, ట్రోజాన్ స్కానర్ ను తీసుకువచ్చింది. ఏదైనా యాప్ ను డౌన్ లోడ్ చేసుకునే ముందు ప్లే ప్రొటెక్ట్ అప్రూవ్ ఉందా లేదా చూడాలి.అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో జాగ్రత్త కేవలం ఇంటర్నెట్ ను బ్రౌజ్ చేయడంతోపాటు వీడియోలు, ఆడియోను నేరుగా స్ట్రీమ్ చేయడం వంటి అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో చాలా సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి యాప్ లకు మన ఫోన్ కు సంబంధించిన చాలా పర్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. దానివల్ల ఈ యాప్ ల ద్వారా కీలకమైన వ్యక్తిగత డేటా, కాల్ డేటా, ఎస్సెమ్మెస్ లు వంటి సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఎక్కువ. దీనితోపాటు ఇలాంటి యాప్ లలో విపరీతంగా యాడ్స్ వస్తుంటాయి. దాని వల్ల మన డేటా వేస్ట్ కావడమే కాకుండా.. ఫోన్ చాలా స్లో అవుతూ ఉంటుంది.అటు ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడానికి, ఇటు స్ట్రీమింగ్ కు ఉపయోగపడే యాప్ లను వినియోగించకపోవడం చాలా బెటర్. దానికి బదులుగా విడిగా స్ట్రీమింగ్ కు వినియోగించే.. మంచి సంస్థల యాప్ లను ఉపయోగించాలి. ర్యామ్ ఇంప్రూవ్ మెంట్ యాప్స్ తో లాభం సున్నా..మీ ఫోన్ లో ర్యామ్ ను పెంచుతామంటూ కొన్ని రకాల యాప్స్ గూగుల్ ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్నాయి. వేరే ఇతర యాప్ లను ఉపయోగించినప్పుడు, వెబ్సైట్లు బ్రౌజ్ చేస్తున్నప్పుడు ఇలాంటి యాప్ లకు సంబంధించిన ప్రకటనలు కనిపిస్తూ.. ఇన్ స్టాల్ చేసుకునేలా ఊరిస్తుంటాయి. వాస్తవానికి ఇలాంటి యాప్ లు కేవలం ఆప్టిమైజర్లు మాత్రమే. అవి ఫోన్ లో క్యాచీని, ఇతర తాత్కాలిక ఫైళ్లను క్లీన్ చేస్తాయంతే. అంతేతప్ప వాటితో ఫోన్ లో ర్యామ్ పెరగడం వంటివేవీ ఉండవు. అసలు ఫోన్ లో ఇచ్చిన ర్యామ్ కు మించి సామర్థ్యాన్ని పొందడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ఇలాంటి యాప్స్ కేవలం యాడ్స్ (ప్రకటనల) ద్వారా డబ్బు సంపాదించుకోవడానికి, మన ఫోన్ లోని డేటాను తస్కరించడానికి మాత్రమే తయారు చేస్తుంటారు.లై డిటెక్టర్లు పనిచేయవు.. అవి జస్ట్ ఫర్ ఫన్ మన వాయిస్ ను బట్టి మనం నిజం చెబుతున్నామో, అబద్ధం చెబుతున్నామో చెప్పగలమంటూ గూగుల్ ప్లేస్టోర్ లో కొన్ని రకాల యాప్స్ ఉన్నాయి. అవేవీ వాస్తవానికి లై డిటెక్టర్ గా పని చేయలేవు. కేవలం సరదా కోసం రూపొందించేవి మాత్రమే. ఇది తెలిసి కూడా కొందరు సరదాగా అలాంటి యాప్స్ ఇన్ స్టాల్ చేస్తుంటారు. వీటివల్ల సరదా ఏమోగానీ మన ఫోన్ పనితీరు దెబ్బతింటుంది. సాధారణం గా ఇలాంటి ఫన్నీ యాప్స్ కు మన ఫోన్ లోని కాంటాక్టులు, ఎస్సెమ్మెస్ లు, లొకేషన్ వంటి వ్యక్తిగత వివరాల పర్మిషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదు.అయినా ఇలాంటి ఏదైనా యాప్ ఇన్ స్టాల్ చేస్తున్నప్పుడు అలాంటి పర్మిషన్లు అడిగితే.. దానిని ఇన్ స్టాల్ చేయకుండా ఉండటమే బెటర్. లేకుంటే మన వ్యక్తిగత సమాచారం ఇతరుల పాలవుతుంది.

# పాము - ముంగిస శత్రుత్వం నిజమేనా, పాము కాటేసినా ముంగిస చనిపోదా?

పాములు, ముంగిసల గొడవ గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇవి రెండూ భారత్‌లో తరచూ కనిపించే జీవులే. అయితే, ఈ రెండింటి పోరాటంపై ప్రజలకు విపరీతమైన ఆసక్తి కూడా.పాము, ముంగిసల మధ్య జరిగే పోరాటాన్ని భారత ఉపఖండంలోని అనేక పురాతన గాథలు, ఇతిహాసాలు, ఆధునిక కథల్లోనూ వివరించారు.వీటి మధ్య శత్రుత్వం గురించి మనం చాలా కథలు విన్నాం. అయితే, పాము,ముంగిస గొడవపడితే ముంగిస గెలుస్తుందా? ఒకవేళ ఈ గొడవలో పాము ముంగిసను కాటేస్తే? అయినా, ఆ ముంగిస ఎందుకు చనిపోదు?ముంగిస పిల్లలను పాములు తింటాయని, అందుకే వాటి మధ్య శత్రుత్వమని చెబుతారు. పాములు తమ పిల్లలను చంపేస్తాయని ముంగిసలు భయపడతాయి. అందుకే, పామును చూడగానే ఆడ ముంగిస దాడి చేస్తుంది. అయితే, పరిమాణం పెద్దగా ఉండే ముంగిసల వంటి వాటిని కొండచిలువలు మాత్రమే మింగగలవని నిపుణులు చెబుతున్నారు. ఇతర పాములు బల్లులు, కప్పలు, ఎలుకల వంటి వాటిని తింటాయి. ముంగిసకు ఇతర పాముల నుంచి ఎక్కువగా ప్రమాదం ఉండదు. కానీ, పాములకు ముంగిస నుంచి ప్రమాదం ఉంటుంది.ముంగిసల ప్రవర్తనపై డాక్టర్ రష్మీ శర్మ 'స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ మంగూస్' అనే పరిశోధనా పత్రం రాశారు. అందులో "ముంగిసలు ప్రధానంగా పగటిపూట చురుగ్గా ఉంటాయి. అవి విషపూరిత పాములతో పోరాడి, వాటిని చంపుతుంటాయి. చురుకుదనమే ముంగిసలకు గొప్ప బలం" అని రష్మీ శర్మ అందులో రాశారు "ముంగిసలుఎక్కువగా గుంపులుగా ఉంటాయి. ప్రతీ గుంపులో 6 నుంచి 40 వరకు ముంగిసలు ఉంటాయి. ఈ గుంపులో ఏ ముంగి స బలంగా ఉంటే (ఆడదైనా, మగదైనా) అది ఆ గుంపు లీడర్‌గా ఉంటుంది. గుంపులోని ప్రతి ముంగిసకు ఒక నిర్దిష్టమైన పని ఉంటుంది"



అని పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు."కొన్ని ముంగిసలకు వాటిచుట్టూ పొంచివున్న ముప్పులను పర్యవేక్షించే బాధ్యత అప్పగిస్తాయి. సమయాన్ని బట్టి వాటి పని కూడా మారుతుంటుంది. ముంగిసలకు చాలా పదునైన ముక్కుతో పాటు చెవులు, కళ్లు చురుగ్గా ఉంటాయి" అని రష్మీ శర్మ తన పరిశోధన పత్రంలో వివరించారు.ముంగిసను పాము కాటేస్తే? విషపూరితమైన పాములు, కోబ్రాలను కూడా ఎదుర్కొని ముంగిసలు ఎలా పోరాడగలుగుతాయి? కొన్నిరకాల ముంగిసలు అత్యంత విషపూరితమైన, ప్రమాదకరమైన పాముల నుంచి తమను తాము రక్షించుకోగలవు. పాము విషంలో సాధారణంగా వేగంగా ప్రభావం చూపే ఆల్ఫా-న్యూరోటాక్సిన్ ఉంటుంది. విషం శరీరంలోకి వెళ్లాక నాడీ వ్యవస్థ నుంచి వచ్చే సందేశాలను ఆల్ఫా-న్యూరోటాక్సిన్ బ్లాక్ చేస్తుంది. ఇది పక్షవాతానికి, చివరికి మరణానికి దారితీస్తుంది. కానీ, ముంగిస శరీరానికి పాము విషంతో పోరాడే అద్భుత సామర్థ్యం ఉంది. వాటి శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ రిసెప్టార్ (గ్రాహకం )లో జరిగే మార్పులు, వాటి కండరాలకు సందేశాలు చేరేలా చేస్తాయి. కాబట్టి, పాము కాటేసినా ముంగిస తన ప్రాణాలను కాపాడుకోగలదు.దీనర్థం, పాము కాటు వేసినా ముంగిసకు ఏమీ కాదని కాదు. భారీ విష సర్పం, లేదా అత్యంత విషపూరితమైన పాము ముంగిసను చంపగలదని, భారీ మొత్తంలో విషం ముంగిస శరీరంలోకి వెళ్తే చనిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పోరాటంలో అనుభవంలేని ముంగిస కూడా పాముపై గెలవగలదు. కానీ, కోబ్రాతో ముంగిస పోరాటం చాలా భయానకంగా ఉంటుంది.స్టడీ ఆఫ్ బిహేవియర్ ఆఫ్ ఇండియన్ ముంగూస్' పరిశోధనా పత్రం దీని గురించి వివరించింది. "ముంగిస శరీరంలోని ఎసిటైల్‌కోలిన్ గ్రాహకాల కారణంగా పాము విషం దాని శరీరాన్ని ప్రభావితం చేయదు. అయితే, అవి సాధారణంగా కోబ్రా వంటి అత్యంత విషపూరిత పాములతో పోరాడవు. అవి కోబ్రా మాంసాన్ని ఇష్టపడవు." పాములు, ముంగిసల ను సాధారణంగా ఒకదానికొకటి శత్రువులుగా చెబుతారు. అయితే, ముంగిసలు క్షీరదాలు. బ్రిటానికా ప్రకారం.. ముంగిసలు ప్రధానంగా ఆఫ్రికా, దక్షిణాసియా, దక్షిణ ఐరోపాలో కనిపిస్తుంటాయి.ముంగిసలకు ఎక్కువగా నేల బొరియల్లో, చెట్ల తొర్రల్లో నివసిస్తాయి. చిన్నచిన్న క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు, జంతువుల గుడ్లు, పండ్లు ముంగిసకు ప్రధాన ఆహారం.ముంగిసలకు పాము తల అంటే ఇష్టం. ముంగిస ఎంత శక్తితో దాడి చేస్తుందంటే, ఆ దెబ్బకు పాము తల ఛిద్రమవుతుంది. ముంగిస చాలా చురుకైన జీవి కావడంతో, దాడి చేయడానికి ధైర్యం చేస్తుంది. ముంగిస దాడి చాలా తీవ్రంగా ఉంటుంది, కొన్నిసార్లు ఒక్క దెబ్బకే పాము చనిపోతుంది. పాముల సంఖ్యను అదుపులో ఉంచడానికి ముంగిసలు సాయపడతాయి. కొంతమంది ముంగిసలను పెంపుడు జంతువులుగా కూడా పెంచుకుంటారు.ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల ముంగిసలు ఉన్నాయి. భారతదేశంలో కనిపించే ప్రధాన జాతి 'బూడిద రంగు ముంగిస (ఇండియన్ గ్రే ముంగూస్)'. ఇదికాకుండా చారల ముంగిస ఎక్కువగా కనిపిస్తుంది.ఆఫ్రికాలో పొడవాటి తోక కలిగిన ముంగిస, కంగారూ ముంగిసలు కనిపిస్తాయి.


# చిన్న వయసులోనే విజయం సాధించవచ్చు..!

## ప్రతి వ్యక్తి తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు..!

మహాభారతంలో మహాత్మా విదురది ఒక గొప్ప పాత్ర. ధర్మం, నీతి, రాజకీయాలలో అత్యున్నత జ్ఞానంతో ఉన్న విదురని ప్రతి ఒక్కరూ గౌరవించారు. వారికి దాసీ పుత్రుడైనా వారి ధర్మం,నీతి,విజ్ఞానంతో గౌరవాన్ని సంపాదించారు. ధృతరాష్ట్రునితో వారు చేసిన సంభాషణను విదుర నీతి అంటారు. ఇందులో ధర్మం, వ్యక్తిగత జీవితం, రాజకీయాల గురించి చాలా ముఖ్యమైన విషయాలు చెప్పబడ్డాయి. ఈ నీతులను పాటించే వారికి జీవితంలోని అనేక విషయాలలో లోతైన అవగాహన కలుగుతుంది. వారు వివిధ రంగాలలో విజయం సాధిస్తారు.

### విజయానికి మార్గం

మహాత్మా విదుర నీతి ప్రకారం కష్టపడటమే విజయానికి మూలము. క్రమశిక్షణతో కష్టపడే వ్యక్తి ఎప్పటికైనా విజయాన్ని సాధిస్తాడు. ఈ క్రమంలో ప్రతి సవాలునూ ధైర్యంగా ఎదుర్కొనే



సామర్థ్యం కలిగిస్తాయి. కానీ ఆలస్యం లేదా పనులను వాయిదా వేసే అలవాటు వ్యక్తిని విజయానికి దూరం చేస్తుంది. క్రమంగా నిర్లక్ష్యం చేసే స్వభావం వ్యక్తిని నిరుపయోగంగా మార్చేస్తుంది.

### కొత్త విషయాలు

విదుర నీతి ప్రకారం వ్యక్తి నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని చెప్పబడింది. నిరంతరం నేర్చుకోవడం వ్యక్తికి విజయం సాధించడానికి అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంచుతుంది. ఈ విధంగా విద్య, నైపుణ్యాలు ఉన్న వ్యక్తులు జీవితంలో ప్రతి రంగంలో విజయం పొందుతారు. ఈ అలవాటు ప్రతి ఒక్కరికి ఉండాలి. ఎందుకంటే అది మనలోని అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

### నైపుణ్యాలు

విదురుడి మాటల ప్రకారం ప్రతి ఒక్కరికీ తమకు తగిన నైపుణ్యాలు తెలుసుకోవాలి. నైపుణ్యాలను సరిగ్గా అర్థం చేసుకోకపోతే మన శక్తిని వృథా చేయడమే కాకుండా దాని వినియోగంలో కూడా విఫలమవుతాం. చిన్న వయసులోనే తన జ్ఞానం, నైపుణ్యాలను గుర్తించేవారు ఎంతో వేగంగా విజయం సాధిస్తారు. ఈ అవగాహన వ్యక్తిని నైపుణ్య పరంగా మెరుగులు దిద్దడానికి దోహదపడుతుంది.

# పానీ పూరీ... ఇంట్లోనే టేస్టీగా చేసుకోవచ్చు...

పానీ పూరీ అంటే ఎగిరి గంతేసేవారు ఎందరో. ముఖ్యంగా చిన్నారులు ఒకసారి రుచిచూస్తే రోజూ పానీ పూరి కావాలని మారాం చేస్తుంటారు. మరి చిన్నారులు అడిగితే పెద్దలు కాదనలేరు. కానీ, వీధి పక్కన కనిపించే బండ్ల వద్ద అపరిశుభ్రతే వారిని వద్దు అనేలా చేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు చక్కని పానీ పూరీ రుచి చూసేందుకు మరో మార్గం ఉంది. ఇంట్లో చేసుకోవడం. శుభ్రతకు శుభ్రత, రుచికి రుచి. మరి ఎలా చేసుకోవాలన్నది తెలుసుకోండి.



### పూరి కోసం కావాల్సినవి

ఒక కప్పు సుజి (గోధుమ రవ్వ) లేదా ఆటా, మూడు టేబుల్ స్పూన్ల మైదా, పావు టీ స్పూను బేకింగ్ సోడా, అర టీ స్పూను ఉప్పు, బాగా వేయించేందుకు సరిపడా వంట నూనె.

### పానీ కోసం

అర కప్పు చింతపండు గుజ్జు, రెండు కప్పుల నీరు, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర పొడి, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర, అర కప్పు కొత్తిమీర ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), మూడు పచ్చి మిరపకాయలు, ఒక కప్పు పుదీనా ఆకులు (వద్దనుకుంటే మినహాయించుకోవచ్చు), ఒక టేబుల్ స్పూన్ కాలా నమక్ (ఉప్పులో ఒక రకం) సిద్ధం చేసుకోవాలి.

### స్టఫ్ కోసం (పూరీలో పెట్టేందుకు)

రెండు బంగాళాదుంపలు, రెండు తరిగిన పచ్చి మిరపకాయలు, పరిమాణాన్ని బట్టి ఒకటి లేదా రెండు తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఒక టీ స్పూను వేయించిన జీలకర్ర పొడి, రుచి కోసం



కాస్తంత ఉప్పు, తరిగిన కొత్తిమీర అవసరం.

### పూరీ తయారీ విధానం

ఒక పాత్ర తీసుకుని అందులో సుజి లేదా ఆటా వేసి, కాస్తంత ఉప్పు వేసి, వేడి నీరు పోసి బాగా కలిపిన తర్వాత 30 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత పిండిని చాలా చిన్న పరిమాణంలో ఉండలుగా చేసుకోవాలి. వీటిని పూరీల్లానే వత్తి, పొయ్యిపై వేడెక్కిన నూనెలో బంగారు వర్ణంలో వేయించుకోవాలి.

### పానీ తయారీ

మిక్సర్ లో కొత్తి మీర, పుదీనా, పచ్చి మిరపకాయలు వేసి పేస్ట్ లా చేసుకోవాలి. దీనికి నీటిని కలుపుకోవాలి. తర్వాత పానీకి సంబంధించి ఇతర ముడి పదార్థాలను కూడా కలపాలి. మీ రుచికి అనుగుణంగా కొన్ని ఎక్కువ, తక్కువ వేసుకోవచ్చు.

### పూరీలోకి స్టఫ్ తయారీ

బంగాళాదుంపలను ఉడకబెట్టి దించేయాలి. వీటిని గుజ్జుగా చేసి పొయ్యిపై పెనం పెట్టి కాస్తంత నూనె వేసి ఈ మిశ్రమంలో తరిగిన పచ్చి మిరపకాయలు, తరిగి ఉంచుకున్న ఉల్లిపాయ ముక్కలు వేయాలి. వేయించిన జీలకర్ర పొడి, ఉప్పు, కొత్తిమీర వేసి గరిటెతో కలియబెడుతూ వేడెక్కిన తర్వాత దించేయాలి. దీంతో స్టఫ్ రెడీ.

# జీవితంలో అనుసరించాల్సిన ముఖ్యమైన విషయాలు..!

## ఈ నాలుగు తప్పులు చేయకండి..!

గరుడ పురాణం అనుసరించడం వల్ల మన జీవన పద్ధతులు మెరుగుపడతాయి. ఇందులో చెప్పబడిన విషయాలు కర్మతో నిమిత్తం పెట్టుకుని ఉంటాయి. కర్మ ఆధారంగా మానవుడు మరణానంతరం ఎలా జీవించాలన్నది ఇందులో వివరిస్తారు. ఈ పురాణం జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించా లో చెప్పడం వల్ల మన జీవన విధానంలో మార్పులు తీసుకురావచ్చు.విష్ణువు నోటి నుండి వచ్చినట్లు చెప్పబడిన గరుడ పురాణంలో జ్ఞానం, నీతి, త్యాగం, తపస్సు, రహస్యాలు, పరలోక జీవితం వంటి అంశాలు పొందుపరచ బడ్డాయి. ఈ పురాణంలో మానవుడు సంతోష కరమైన జీవితం గడపడానికి అనుసరించ వలసిన రహస్యాలు ఉన్నాయి. ఇందులోని విషయాలు జీవితంలో వచ్చే పెద్ద నష్టాలను ఎలా నివారించాలో సూచిస్తాయి.గరుడ పురా ణం ప్రకారం మనం కొన్ని ముఖ్యమైన సమస్య లను ముందుగానే గుర్తించి వాటిని నివారించ వచ్చు. ఈ పురాణంలో నాలుగు ముఖ్యమైన అంశాలను వదలకుండా అనుసరించాలని సూచిస్తారు.వాటినిసగంలో వదిలిపెట్టకూడదట.

### అప్పు తీసుకోవడం

ఎవరైనా డబ్బు అప్పుగా తీసుకుంటే త్వరగా చెల్లించడంలో ఆలస్యం చేయరాదు. తద్వారా అప్పు తిరిగి చెల్లించడం మాత్రమే కాకుండా స్నేహం లేదా సంబంధాలను కూడా కాపాడుకోవచ్చు. అప్పు సకాలంలో తిరిగి ఇవ్వకపోతే అది సంబంధాలకు తగినంత హాని చేస్తుంది.



### వైద్య చికిత్స

ఏదైనా వ్యాధి కలిగినపుడు డాక్టర్ సూచించిన విధంగా మందులు పూర్తిగా తీసుకోవాలి. సగం మానేయడం వలన వ్యాధి మరింత తీవ్రమవుతుంది. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని గరుడ పురాణం హెచ్చరిస్తుంది.

### మంటలు

చిన్న మంట కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ఒక చిన్న నిప్పు రవ్వ గనక మిగిలిపోతే అది తరువాత పెరిగి అన్నింటినీ బూడిద చేస్తుంది. అందుకే ఎక్కడైనా మంట ఉంటే దానిని పూర్తిగా ఆర్పివేయాలని గరుడ పురాణం చెబుతుంది.

### శత్రుత్వం

శత్రువుతో ఉన్న విభేదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. శత్రుత్వాన్ని త్వరగా ముగించకపోతే భవిష్యత్తులో ఆ శత్రువు మరింత ప్రమాదకరంగా మారవచ్చు. శత్రువు చేసే హానిని ముందుగానే గుర్తించి శాంతియుత మార్గంలో పరిష్కారం కనుగొనడం ఉత్తమం.

గరుడ పురాణం ప్రకారం ఈ నాలుగు విషయాల్లో నిర్లక్ష్యం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుంది. అందుకే వాటిని సగంలో వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తగా అనుసరించాలని సూచించబడింది.

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?



నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించొచ్చన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.

**పసిపిల్లలు**

వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మొహం తిప్పుకుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరి పడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణు లకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

**ఎంత మేర?**

పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

**అన్ని రుచులు**

కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

**ఏడాది తర్వాత...**

ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

**తక్కువ ఫ్యాట్**

పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాట కూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

**ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి**

పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది. ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

**హెల్తీ బ్రేక్ ఫాస్ట్**

నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్. గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎంఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

**అల్పాహారం ఆప్షన్స్**

మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

**ధాన్యాలు(గ్రెయిన్స్)**

ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

**పండ్లు, కూరగాయలు**

వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

**ఫ్యాట్స్, నూనెలు**

చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

**పాలు, పాల పదార్థాలు**

పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

**మాంసం, బీన్స్**

మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది. ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్ను వాడుకోవచ్చు.

**ఎంత మేర పాలు అవసరం?**

2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

**అనారోగ్యంతో ఉన్నప్పుడు...**

అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చుకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

**పోషకాహారంతో కూడిన భోజన నమూనా**

ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

**గోధుమలు వద్దు**

చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

**శారీరక కదలికలు**

పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

**వేటిలో ఏ పోషకాలు**

పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

**ప్రొటీన్స్**

శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, ఆక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

**కార్బోహైడ్రేట్స్**

శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

**ఫ్యాట్స్**

కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హోల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

**క్యాల్షియం**

ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భీమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకా పురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా



చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...

**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.


**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా




యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు. మీరు మాట్లాడుతుండగానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్బుక్ వంటి యాప్ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్కి ఫ్రెండ్ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్లో, రిమోట్ యాక్సెస్ ట్రోజన్లు )లో మాల్వేర్ను దాచిపెడతారు. ఈ మాల్వేర్తో స్కామర్లు మీ ఫోన్ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

# ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి బెన్ డకెట్ కోచ్ డిమాండ్ ఇంతకీ వివాదం ఏంటంటే.

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసి పోయినా ఇందుకు సంబంధించి వివాదం




కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఈ సిరీస్‌లో డకెట్‌నుఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. ఈ సిరీస్‌లో డకెట్‌ను భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపో టీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ )పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిలి ్లనట్లు తెలిసింది.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది. పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం.. విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ



దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగి స్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగిం చుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుం టాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీ యంగా ఉంటుందని ఆర్థిక వేత్తలు పేర్కొం టున్నారు పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపో కలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు %వి%232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం 300,000 వరకూ ఉంటుందని అంచనా

# భారత్‌కు సులువైన డ్రా

న్యూఢిల్లీ: గువాహటి వేదికగా అక్టోబర్ 6 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్న బీడబ్ల్యూఫ్ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య భారత్‌కు సులువైన డ్రా దక్కింది. శు క్రవారం అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) టోర్నీకి సంబంధించిన డ్రాను విడుదల చేసింది. ఇందులో రెండో సీడ్ భారత జట్టు గ్రూపు-హెచ్‌లో హాంకాంగ్, చైనా, నేపాల్, ఘనాతో కలిసి పోటీపడనుం ది. 2008 తర్వాత తొలిసారి భారత్‌లో జరుగుతున్న టోర్నీలో మొత్తం 37 జట్లు బరిలో ఉన్నాయి. ప్రతీ గ్రూపులో టాప్‌లో నిలిచే జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. గ్రూపు-ఏలో టాప్‌సీడ్ థాయ్‌లాండ్‌తో పాటు డెన్మార్క్, స్లోవేనియా, కుక్ ఐస్లాండ్స్, డిఫెండింగ్ చాంపియన్ థాయ్‌లాండ్ ఉన్నాయి. ఈసారి టోర్నీలో కొత్త ఫార్మాట్‌తో పోటీలు జరుగనున్నాయి.రిలే ఫార్మాట్‌లో 45 పాయిం ట్లు చేరుకున్న టీమ్..సెట్ గెలుచుకుంటుంది. బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ చాంపియన ్షిప్‌లో పతకాలు సాధించిన ప్లేయర్లు నేరుగా



బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో ఆడనుండగా, మిగిలిన బెర్తులను ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు జరిగే సెలెక్షన్ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేయనున్నారు.

# టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్

దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే.. ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్ న్యూఢిల్లీ, ఆగస్టు 8: దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శు క్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. ఇదిలావుంటే వచ్చే ఏడాది ప్రపంచ వాణిజ్యం ట్రంప్ టారిఫ్‌లతో ప్రభావితం కాగలదని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) హెచ్చరించింది. ట్రేడ్ గ్రోత్ అంచనా మునుపు వేసినట్టుగా 2.5 శాతంగా ఉండదని, 1.8 శాతానికే పరిమితం కాగలదన్నది. అయితే ఈ ఏడాది వాణిజ్య వృద్ధి 0.9 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. సుంకాల




భయంతో ఆయా దేశాలు పెద్ద ఎత్తున దిగుమతులకు దిగుతుండటమే ఈ వృద్ధికి కారణమని చెప్పుకొచ్చింది.మరోవైపు అమెరికా తోపాటు మరికొన్ని దేశాలతో వాణిజ్య ఒప్పం దాలకు చర్చలు జరుపుతున్నామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కాగా, టారిఫ్ నిర్ణయాలు విఫలమ య్యాయని ట్రంప్‌కు వచ్చే 6-9 నెలల్లో అవగతమవుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు మండలి సభ్యుడు నీల్‌కాంత్ మిశ్రా అన్నారు. ఇక అమెరికాతో వాణిజ్య ఒప్పందం సందర్భంగా భారత్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సూచించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి గట్టిగా ప్రయత్నించాలని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగరియా సలహా ఇచ్చారు.

# విరాట్ కోహ్లీ కొత్త లుక్ చూశారా రెండు నెలల విరామం తర్వాత ప్రాక్టీస్


ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తర్వాత దాదాపు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మళ్లీ సాధన ప్రారంభించాడు. ఐపీఎల్ తర్వాత టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లీ గతేడాదే టీ-20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19-25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడబోతోంది ఆ వన్డే సిరీస్‌కు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కోహ్లీ ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి లండన్‌లోనే నివసిస్తున్న కోహ్లీ అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్ పర్యవేక్షణలో కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సాధన అనంతరం అమిన్‌తో కలిసి దిగిన ఫొటోను కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. తనకు సహాయం చేసినందుకు అమిన్‌కు కోహ్లీ ధన్యవాదాలు తెలియజేశాడు.ఆ ఫొటోలో కోహ్లీ



కొత్త లుక్‌లో కనిపించాడు. ఆ ఫొటోలో కోహ్లీ పూర్తిగా తెల్లటి గెడ్డంతో కనిపిస్తున్నాడు. కోహ్లీ గెడ్డం ఇంతకు ముందే నెరిసినప్పటికీ దానికి రంగు వేసుకునేవాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ గెడ్డానికి రంగు వేసుకోవడం మానేశాడు. గత నెలలో లండన్‌లో టీమిండియా ఆటగాళ్లతో కలిసి కోహ్లీ ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించడం గురించి కోహ్లీ ఆ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గెడ్డానికి నాలుగు రోజులకు ఒకసారి రంగేసుకు ంటున్న తాను టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించ కుండా ఎలా ఉంటానని వ్యాఖ్యానించాడు.

# : ఐసీఐసీఐ బ్యాంక్ షాక్ ఇకపై మినిమం అకౌంట్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంపు

మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్ వాడుతున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ముఖ్యంగా మెట్రో, అర్బన్ ఏరియాల్లో సేవింగ్స్ అకౌంట్‌లకు మినిమం బ్యాలెన్స్ రూ.10,000 నుంచి ఏకంగా రూ.50,000కి పెంచేసింది. ఈ కొత్త రూల్ ఆగస్టు 1, 2025 తర్వాత ఓపెన్ అయ్యే అన్ని కొత్త అకౌంట్‌లకు వర్తిస్తుంది. ఈ విషయం శనివారం బ్యాంక్ విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా దీంతోపాటు సెమీ-అర్బన్, రూరల్ ఏరియాల్లో కూడా మినిమం బ్యాలెన్స్ పెంచారు. సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రూ.5,000 మినిమం బ్యాలెన్స్ ఉంటే, ఇప్పుడు అది రూ.25,000కి పెరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో రూ.2,500 నుంచి రూ.10,000కి పెంచారు. అంటే, ఇప్పుడు ఎక్కడైనా సరే, అకౌంట్‌లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.కొత్త సర్వీస్ ఛార్జీలు మినిమం బ్యాలెన్స్‌తో పాటు, బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్ లపై కూడా కొత్త ఛార్జీలు విధించింది. ఇప్పుడు ఒక నెలలో మూడు ఫ్రీ క్యాష్ ట్రాన్సాక్షన్‌ల తర్వాత, అదనపు ట్రాన్సాక్షన్‌లకు (డిపాజిట్ లేదా విత్‌డ్రాయల్) రూ.150 వసూలు చేస్తారు. అంటే, బ్రాంచ్‌లో లేదా ఏటీఎంలో క్యాష్ డిపాజిట్ లేదా విత్‌డ్రా చేస్తే, మూడు ట్రాన్సాక్షన్‌లు ఫ్రీ, ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.150 చెల్లించాల్సి ఉంటుంది.సెలవు రోజుల్లో డిపాజిట్




చేసినాఅంతేకాదు నాన్-బ్యాంకింగ్ అవర్స్ లలో లేదా హాలిడేస్‌లో ఏటీఎం ద్వారా క్యాష్ డిపాజిట్ చేస్తే, నెలలో టోటల్ ట్రాన్సాక్షన్ రూ.10,000 దాటితే, ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 వసూలు చేస్తారు. మెట్రోలలో ఐసీఐసీఐ కాని ఏటీఎంలలో ట్రాన్సాక్షన్‌లు చేస్తే, మొదటి మూడు ఉచిత ట్రాన్సాక్షన్‌ల తర్వాత, ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌కి రూ.23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కి రూ.8.50 ఛార్జ్ చేస్తారు. ఈ లిమిట్ ఫైనాన్షియల్, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌లను కలిపి కౌంట్ చేస్తారు. మెయింటైన్ చేయకపోతే ఎలాఆగస్టు 1, 2025 తర్వాత కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసినవాళ్లు ఈ కొత్త మినిమం బ్యాలెన్స్ రూల్స్‌ని తప్పక పాటించాలి. ఒకవేళ ఈ బ్యాలెన్స్ మెయింటైన్ చేయకపోతే, పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్‌లో మినిమం బ్యాలెన్స్‌ని క్వార్టర్లీ బేసిస్‌లో ట్రాక్ చేస్తారు. అంటే, మీ అకౌంట్ బ్యాలెన్స్ రూ.50,000 కంటే తక్కువగా ఉన్న రోజులు (షార్ట్‌ఫాల్ డేస్) ఉన్నా, ఆ క్వార్టర్‌లో మిగిలిన రోజుల్లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తే, సగటు బ్యాలెన్స్ లిమిట్‌లోకి వస్తే పెనాల్టీ ఉండదు. కాబట్టి, మీ అకౌంట్ బ్యాలెన్స్‌ని క్వార్టర్‌లో సరిగ్గా బ్యాలెన్స్ చేసుకుంటే సరిపోతుంది.ఉద్యోగం పోయిన తర్వాత లోన్ చెల్లించాలా? మారటోరియం?ఆగస్టులో 15 రోజులు బ్యాంకులకు సెలవులు.


# విరాట్ కోహ్లీ ఎంఎస్ ధోని ఎవరి దగ్గర ఎక్కువ డబ్బులున్నాయో తెలుసా

భారత క్రికెట్ చరిత్రలో అత్యంత లెజెండ్ క్రికెటర్లు అయిన విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ మైదానంలోనే కాకుండా సంపాదనలో కూడా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. వీరిద్దరూ కేవలం ఆటతోనే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాలు, పెట్టుబడుల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించారు. 2025లో ప్రోబో నివేదిక ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజాల మొత్తం సంపద ఎంత, ఆస్తుల విలువ సుమారు %వి%127 మిలియన్లు (సుమారు రూ.1,050 కోట్లు). క్రికెట్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాల ద్వారా కోహ్లీ భారీగా సంపాదిస్తున్నాడు. బీసీసీఐ కాంట్రాక్ట్,ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో అతని ఒప్పందం ద్వారా భారీ




జీతం పొందుతున్నాడు. ప్యూమా, ఎంఆర్ఎఫ్, ఆడి, బూస్ట్ వంటి పెద్ద బ్రాండ్లతో కోట్ల రూపాయల ఒప్పందాలు ఉన్నాయి. (దుస్తుల బ్రాండ్), (జిమ్ చైన్), వన్8, డిజిట్ ఇన్సురెన్స్, బ్లూ ట్రైబ్,వంటి స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుండి రిటైర్ అయినప్పటికీ కోహ్లీ పాపులారిటీ, సంపాదన ఏమాత్రం తగ్గలేదు. ఎంఎస్ ధోనీ విషయానికి వస్తే.. ఆయన మొత్తం ఆస్తుల విలువ సుమారు %వి%123 మిలియన్లు (సుమారు రూ.1,000 కోట్లు). ధోనీ క్రికెట్‌తో పాటు వ్యాపార ప్రపంచంలోనూ తనదైన ముద్ర వేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ధోనీ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా భారీ జీతం పొందుతున్నాడు. రీబాక్, డ్రీమ్11, ఇండిగో పెయింట్స్ వంటి పెద్ద బ్రాండ్లతో బ్రాండ్ డీల్స్ ద్వారా కోట్లు సంపాదిస్తున్నాడు. సెవెన్ అనే లైఫ్‌స్టైల్ బ్రాండ్, (ఫుట్‌బాల్ జట్టు)ఫిట్‌నెస్ చైన్‌లో వాటాలు, ఇతర పెట్టుబడుల ద్వారా ధోనీ సంపాదన అధికంగా ఉంది.

# ఆయనతో కచ్చితంగా సినిమా చేస్తా!



ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ ముందు సపోర్టింగ్ రోల్స్ చేస్తూ కెరీర్ ను స్టార్ చేసి ఆ తర్వాత హీరోగా ఎదిగిన విషయం తెలిసిందే. పెళ్లి చూపులు అనే చిన్న సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విజయ్ దేవరకొండ ఆ తర్వాత అర్జున్ రెడ్డితో సూపర్ హిట్ ను అందుకోవడంతో పాటూ మంచి గుర్తింపు కూడా తెచ్చుకున్నారు. అయితే గత కొంతకాలంగా విజయ్ దేవరకొండకు ఏ సినిమా చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపుల్లో ఉన్న విజయ్, రీసెంట్ గా కింగ్‌డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. గత సినిమాలతో పోలిస్తే విజయ్ కు కింగ్‌డమ్ కొంచెం పర్వాలేదు అనిపిస్తుంది మిక్స్ టాక్ తో నడుస్తున్న ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర ఎలా ఉండబోతుంది అనేది సోమవారం తరువాత తెలుస్తుంది . ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్ తన తర్వాతి సినిమాల గురించి మాట్లాడారు. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తానో సినిమా చేస్తున్నానని, ఆ సినిమా కోసం రాయలసీమ యాస నేర్చుకుంటున్నానని చెప్పిన విజయ్, రవికిరణ్ కోలా తో మరో సినిమా చేస్తున్నానని, ఆ సినిమా ఆంధ్రా నేపథ్యంలో ఉంటుందని తెలిపారు. దాంతో పాటూ సుకుమార్ తో సినిమా పై కూడా విజయ్ దేవరకొండ మాట్లాడారు. అర్జున్ రెడ్డి సినిమా నుంచే తాను, సుకుమార్ కలిసి ఓ సినిమా చేయాలనుకున్నామని తెలిపారు విజయ్. సుకుమార్ గారికి తన వర్క్ అంటే ఇష్టమని చెప్పిన విజయ్, ఫ్యూచర్ లో ఆయనతో కలిసి కచ్చితంగా వర్క్ చేస్తానని, ప్రస్తుతం తన దృష్టంతా ఆల్రెడీ కమిట్ అయిన సినిమాలపైనే ఉందని, తానేం చేసినా ఆడియన్స్ కు మంచి సినిమాను అందించడమే తన మెయిన్ టార్గెట్ అని చెప్పారు విజయ్ దేవరకొండ.

# ‘ఓజి’ ఊచకోత.. ఆల్ టైం రికార్డుతో మొత్తం షేక్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి ఒక్క సరైన సినిమా పడితే ఎలా ఉంటుందో ఇప్పుడు తన అవైటెడ్ చిత్రం “ఓజి” చూపిస్తుంది. ఎప్పుడు నుంచో భారీ హైప్ ని సెట్ చేసుకున్న ఈ సినిమా ఎట్టకేలకి రిలీజ్ కి దగ్గరకి వస్తుండగా ఈ గ్యాప్ లో మేకర్స్ ఫస్ట్ సాంగ్ ని విడుదల చేశారు. మరి ఈ సాంగ్ భారీ రెస్పాన్స్ ని టాలీవుడ్ లో కొల్లగొట్టింది. ఒక్క మాటలో ఊచకోత రెస్పాన్స్ తో దుమ్ము లేపింది.మన టాలీవుడ్ లోనే ఆల్ టైం హైయెస్ట్ లైక్స్ అందుకున్న సాంగ్ గా ఇప్పుడు బిగ్గెస్ట్ రికార్డు సెట్ చేసింది. ఇది కూడా 24 గంటలు పూర్తి కాకుండానే.. ఈ లెక్కన సినిమా కోసం ఫ్యాన్స్ ఎంత పిచ్చిగా వెయిట్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా ఈ ఫస్ట్ సింగిల్ ఇప్పుడు మొత్తం సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇక ఈ చిత్రానికి డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ సెప్టెంబర్ 25న గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.

# బాలీవుడ్ లో మృణాల్.. ప్లాన్ మార్చాల్సిందే!?

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. నార్త్, సౌత్ లేకుండా వరుస సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు.. టాలీవుడ్ లో సీతారామంతో ఎలాంటి క్రేజ్ సంపాదించుకున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సీతామహాలక్ష్మిగా అందరి మనసులను గెలుచుకున్న మృణాల్.. తెలుగులో డెబ్యూ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న మూవీతో మరో హిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో పడింది. ఆ వెంటనే ఫ్యామిలీ స్టార్ తో హ్యాట్రిక్ కొడతుందని అంతా అనుకోగా.. అది జరగలేదు. కానీ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇప్పుడు డెకాయిట్ లో నటిస్తోంది. యంగ్ హీరో అడివి శేష్ లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ మూవీలో జూలియట్ గా సందడి చేయనుంది మృణాల్ ఠాకూర్. అదే సమయంలో బాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటున్న బ్యూటీ.. ఇప్పుడు మూడు సినిమాల్లో నటిస్తుండడం విశేషం. బీ టౌన్ లో సరైన హిట్ కొట్టి చాలా కాలం అయినా.. ఆఫర్లు మాత్రం తెగ వస్తున్నాయి. సూపర్ 30, బాట్లా హౌస్ తర్వాత బ్లాక్ బస్టర్ ను ఇప్పటి వరకు సొంతం చేసుకోలేదు మృణాల్. కానీ ఆఫర్స్ మాత్రం అస్సలు తగ్గడం లేదు. ప్రస్తుతం హై జవానీ తో ఇష్క్ హెూనా హై, తుమ్ హెూ తో, పూజా మేరీ జాన్ సినిమాల్లో నటిస్తోంది అమ్మడు. రీసెంట్ గా సన్ ఆఫ్ సర్దార్ 2తో ప్రేక్షకుల ముందుకు మృణాల్ రాగా.. ఆ సినిమాలో అజయ్ దేవగన్ లీడ్ రోల్ లో నటించారు. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఆ మూవీ.. ఇటీవల వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ అయింది. అయితే సినిమాతో హిట్ అందుకుంటారని ఎక్స్పెక్ట్ చేయగా.. బాక్సాఫీస్ వద్ద సన్ ఆఫ్ సర్దార్ 2 విఫలమైంది. దీంతో ఆమెకు మరోసారి నిరాశ ఎదురైంది. అదే సమయంలో నెక్స్ట్ హై జవానీ తో ఇష్క్ హెూనా హైతో హిట్ అందుకోవాలని చూస్తోంది మృణాల్. బాలీవుడ్ లో ఇప్పటికే మంచి క్రేజ్ సంపాదించుకున్న డేవిడ్ ధావన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ విషయంపై ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఎందుకంటే డేవిడ్ ధావన్ ఇప్పటికే మంచి హిట్స్ అందకున్నప్పటికీ.. ఇప్పటి జనరేషన్ కు ఆయన మేకింగ్ నచ్చదేమోనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఆయన రీసెంట్ గా తీసిన సినిమాల విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. మృణాల్ నిర్ణయం కరెక్ట్ కాదని అంటున్నారు. ఇప్పటికే వరుస ప్లాపులు ఉండగా.. ఇప్పుడు ఆ సినిమా ఏమవుతుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఆమె ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు. సెలక్షన్ విషయంలో ప్లాన్ మారాల్సిందేనని సూచిస్తున్నారు. అప్పుడే బాలీవుడ్ లో మంచి పొజిషన్ కు ఎదిగే అవకాశం వస్తుందని చెబుతున్నారు. మరి మృణాల్ ఏం చేస్తుందో వేచి చూడాలి.





# తమన్నా పెళ్లి.. అతడు ఎవరో తెలుసా?

ఒక రోజు క్రికెటర్ తో .. మరో రోజు సహనటుడితో.. ఇంకోరోజు డాక్టర్- బిజినెస్‌మేన్‌తో... ఇకపైనా ఎవరితో ముడిపెడతారో తెలీదు! మొత్తానికి తమన్నా ఎవరో ఒకరిని పెళ్లాడేయబోతోందనే పుకార్లు ఇప్పటికీ ఆగడం లేదు. తమన్నా భాటియా- విజయ్ వర్మ ప్రేమాయణం, జంట షికార్ల గురించి చాలా కాలం పాటు ప్రచారం సాగింది. కానీ ఈ జంట బ్రేకప్ అవ్వడం అభిమానులకు షాకిచ్చింది. ఇది ఊహించనిది. కానీ కాలంతో పాటే గతించిపోయే శాశ్వత నిజం. అయితే తమన్నాను ఇప్పటికీ మీడియాలు వదిలి పెట్టడం లేదు. మిల్కీ వైట్ బ్యూటీకి ఇంట్లోవాళ్లు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారంటూ నెటిజనుల్లో నిరంతరం ప్రచారం సాగుతూనే ఉంది. కథానాయికల విషయంలో ఇలాంటి ప్రచారం సహజమే అనుకున్నా, నిప్పు లేదా పొగ ఈ రెండిటిలో ఏ ఒక్కటీ లేకపోయినా ఇలాంటివి ఎలా పుట్టిస్తున్నారో ఎవరికీ అర్థం కాని గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఒకానొక సందర్భంలో తమన్నా మాట్లాడుతూ.. తనపై సాగుతున్న తప్పుడు ప్రచారాన్ని తట్టుకోలేకపోయానని అన్నారు. ఒకసారి పాకిస్తాన్ క్రికెటర్ అబ్దుల్ రజాక్ తో ముడిపెట్టారని కూడా ఆవేదన చెందారు. అబ్దుల్ రజాక్ నేను ఓ ఆభరణాల దుకాణం ఓపెనింగులో కలిసాం. ఆ షాప్ పేరేమిటో తెలీదు కానీ, అతడిని నేను కలిసాను అని నెటిజనులు రాసారు. రజాక్ ని పెళ్లాడుతున్నానని కూడా ప్రచారం చేసారు. ఓ పాడ్ కాస్ట్ లో ఈ విచిత్రమైన ప్రచారం గురించి ప్రస్థావిస్తూ తమన్నా కొంత ఇబ్బందికరంగా ఫీలైంది. సహ నటుడు డాక్టర్ లేదా క్రికెటర్ తో నన్ను ఎవరో ఒకరితో ముడి వేస్తారు. నేను నా భర్త షాపింగ్ లో ఉన్నామనే భావన తెచ్చేస్తారు. ప్రేమలో ఉండటం అనే ఆలోచన నాకు చాలా ఇష్టమే అయినా కానీ, నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే నేను నిరాధారమైన వార్తలను అంగీకరించను. నేను ప్రస్తుతం ఒంటరిగా సంతోషంగా ఉన్నాను. నా తల్లిదండ్రులు వరుడి కోసం వెతుకులాటలో లేరు..! అని కూడా తమన్నా తనపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. నేను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నాను.. ఒకవేళ ప్రేమలో పడ్డాను అంటే అది కేవలం సినిమాలతో మాత్రమే. నిరంతరం సినిమాల్లో నటించేందుకు వెతుకుతూనే ఉంటాను. అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తాయో కానీ ఒక్కటీ నిజం కాదు. నేను నా మార్గంలో వెళుతున్నాను. ఒకవేళ గౌరవనీయమైన వివాహవ్యవస్థలోకి అడుగుపెడితే కచ్చితంగా అందరికీ చెబుతాను. నాపై తప్పుడు కథనాలు రాయడం అగౌరవం అని కూడా తమన్నా నాటి పాడ్



# తారక రాముడి ముందు రెండు సవాళ్లు

మెగా నందమూరి ఫ్యాన్స్ మధ్య ఎప్పుడూ వార్ జరుగుతూనే ఉంటుంది. అలాంటి ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన అగ్ర హీరోలిద్దరూ కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేయడంతో ఇకపై ఎలాంటి ఫ్యాన్ వార్స్ ఉండవనుకున్నారంతా. కానీ ఆర్ఆర్ఆర్ తర్వాత ఈ రెండు గ్రూపుల మధ్య గొడవలు జరగడానికి ఎక్కువ టైమేమీ పట్టలేదు. ఆర్ఆర్ఆర్ వచ్చి ఇంత కాలమవుతున్నా ఇప్పటికీ ఆ గొడవలు సమసిపోలేదు. ఇప్పటికీ ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూనే ఉన్నారు. అది సరిపోదన్నట్టు ఇప్పుడు ఎన్టీఆర్ ఒకేసారి రెండు గ్రూపుల నుంచి కామెంట్స్ ను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 14న వార్2 రిలీజ్ కాబోతుంది. వార్2 రిలీజ్ టైమ్ నాటికి ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా రెండు స్ట్రాంగ్ గ్రూపులు అతన్ని టార్గెట్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో ఒకరు తెలుగు ట్విట్టర్ యువత కాగా, మరొకరు బాలీవుడ్ పీఆర్ యంత్రాంగం. ఈ రెండు గ్రూపులు ఇప్పుడు ఎన్టీఆర్ ను టార్గెట్ ను చేయడంతో ఎన్టీఆర్ తో పాటూ అతని ఫ్యాన్స్ కూడా వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక బాలీవుడ్ పీఆర్ విషయానికొస్తే వార్2లో హృతిక్ రోషన్ నటించడం వల్ల కొన్ని పీఆర్ ఏజెన్సీలు బాలీవుడ్ హీరోకు సరిపోయేంత కవరేజ్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో ఇది కూడా ఎన్టీఆర్ కు ఛాలెంజ్ గా మారే అవకాశముంది. అసలే ఇది ఎన్టీఆర్ కు బాలీవుడ్ లో మొదటి సినిమా. కాబట్టి తనను తాను ఎక్కువగా ప్రమోట్ చేసుకోవాల్సిన అవసరం తారక్ కు ఉంది. మరి ఈ విషయాన్ని ఎన్టీఆర్, అతని ఫ్యాన్స్ ఎలా హ్యాండిల్ చేసి ముందుకెళ్తారో చూడాలి. ఏదేమైనా వార్2 ప్రమోషన్స్ కోసం

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com